TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 44 మంగళవారం, అక్టోబర్ 13, 2026 , పేజీలు - 12 వెల : 2/-

**మంచిమాట**

నీకున్నదంతా ఏదో ఒకరోజున ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ తీసుకెళ్ళలేవు. అంచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు. ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వేకానీ నీ వారసులు కాదు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## ఎన్నికల్లో ఓటమి భయంతోనే

# 'సర్' అమలు

● సీఎం రేవంత్‌రెడ్డి ● ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపుపై కేంద్రాన్ని నిలదీత




**న్యూఢిల్లీ,అక్టోబర్ 12 :** ఓటమి భయంతోనే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అమలు చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లను తొలగిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్య ఎలా తగ్గుతుందని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశంలో ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ ఆయన ఆరోపించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి

మిగతా2లో...



## ఆరు రాష్ట్రాలకు

# కొత్త గవర్నర్లు

**నలుగురికి తొలిసారి అవకాశం.. ఇద్దరు గవర్నర్ల బదిలీ**

**నియామకాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 12 :** దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి కొత్త నియామకాలు, బదిలీలు చేపట్టారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కొత్త గవర్నర్లు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఈ నియామకాలు అమల్లోకి రానున్నాయి. **ఆరుగురు గవర్నర్ల వివరాలు** సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్

మిగతా2లో...

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్

# స్వర్గధామం

● రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి ● డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ● రూ.6,347 కోట్ల పెట్టుబడులు.. 18 వేల మందికి ఉపాధి అవకాశాలు



2లో

## దేశవ్యాప్తంగా 5 వేల ఆలయాల నిర్మాణానికి

# భారీ ప్రణాళిక



2లో

## ఆర్టీసీ - మెట్రో ఉమ్మడి పాస్ చార్జీలపై

# పునఃసమీక్ష

**సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరల నిర్ణయం**

**త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం: మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్:అక్టోబర్ 12 :** హైదరాబాద్‌లో ప్రయాణికులకు ఆర్టీసీ, మెట్రో సేవలను కలిపి అందించే ఉమ్మడి పాస్ చార్జీలను తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్షించనుంది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా చార్జీలను సవరించే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. **రోజువారీ పాస్ రూ.400.. నెలవారీ పాస్ రూ.8,500** ప్రస్తుతం ఆర్టీసీమెట్రో ఉమ్మడి పాస్ రోజువారీ ధర రూ.400గా, నెలవారీ ధర రూ.8,500గా ఉంది. ఈ ధరలపై ప్రయాణికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పునఃపరిశీలనకు సిద్ధమైంది. ముఖ్యంగా నిత్యం ఉద్యోగాలు,

మిగతా2లో...



# మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తాం: కవిత

**హైదరాబాద్,అక్టోబర్ 12 :** తమ పార్టీ తరఫున మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇతర రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు అమలు చేసినా, చేయకపోయినా తమ పార్టీ మహిళలకు సగం సీట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళలు, బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ దిశగా తనకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో

మిగతా2లో...

## సీఈసీపై

# జనాగ్రహం..

**ఢిల్లీలో ఇండియా కూటమి భారీ ప్రదర్శన**

**ఓటు హక్కుల పరిరక్షణకు నినాదాలు.. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్**




**న్యూఢిల్లీ, 12 :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు సోమవారం ఢిల్లీలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు వైపు ర్యాలీగా బయలుదేరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తెలంగాణ

మిగతా2లో...

## ఎల్‌నినోపై ప్రభుత్వానికి స్పష్టమైన

# కార్యాచరణ ఏదీ?

**రైతులు, కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి: హరీశ్‌రావు**




**హైదరాబాద్,అక్టోబర్ 12 :** ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీటి కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు

మిగతా2లో...

# సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు

**- సీజేఐ సూర్యకాంత్**



**న్యూఢిల్లీ,అక్టోబర్ 12 :** సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనల కారణంగా న్యాయస్థాన కార్యకలాపాలకు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని సూచించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ,

మిగతా2లో...

## ఆర్టీసీ – మెట్రో ఉమ్మడి పాస్ చార్జీలపై పునఃసమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారాలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారికి పాస్ ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. **ఉన్నతాధికారు లతో చర్చించి నిర్ణయం** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఉమ్మడి పాస్ చార్జీలను పునఃసమీక్షించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ అంశంపై త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, ప్రయాణికులకు అనుకూలంగా ఉండే ధరలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణా సేవలను వినియోగించే ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించే దిశగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. అయితే సవరించిన చార్జీలపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

## మోదీకి కేసీఆర్ గతే: పొంగులేటి



**హైదరాబాద్,అక్టోబర్ 12 :** ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే వారికి రాజకీయంగా తగిన గుణపాఠం తప్పదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి, రాజకీయ పార్టీలకు ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ ప్రధాన వేదికగా ఉండేదని పొంగులేటి గుర్తుచేశారు. అయితే, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నా చౌక్‌ను తొలగించి ప్రజల నిరసన హక్కును అడ్డుకుందని విమర్శించారు. నిరసన తెలిపే అవకాశాలను పరిమితం చేసినందుకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని అన్నారు. కేసీఆర్ అనుసరించిన విధానాలనే ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని పొంగులేటి ఆరోపించారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వంటి ప్రాంతాల్లో నిరసనలు తెలిపే హక్కులపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వినకుండా, ప్రతిపక్షాలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం లేకుండా చేయడం సరికాదన్నారు. ప్రజల గొంతును అణచివేయాలని చూసే పాలకులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని పొంగులేటి హెచ్చరించారు. నిరసన హక్కును గౌరవించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన కోరారు.

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం

**కాకినాడ అక్టోబర్ 12 :** ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు లాభాలతోపాటు దేశాభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, ప్రోత్సాహకాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో సోమవారం నిర్వహించిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రాంతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇబ్బందులు ఉండేవని పవన్ కల్యాణ్ విమర్శించారు. ప్రస్తుతం పెట్టుబడిదారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పరిశ్రమల ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. **రూ.6,347 కోట్ల పెట్టుబడులతో కొత్త అవకాశాలు**కాకినాడలో నిర్వహించిన సీఐఐ ప్రాంతీయ సదస్సులో 16 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.4,652 కోట్ల పెట్టుబడులకు




సంబంధించిన కార్యక్రమాలతోపాటు, రూ.2,090 కోట్లతో నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. వీటి ద్వారా సుమారు 18 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కాకినాడ, పరిసర ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. **714 ప్రాజెక్టుల ద్వారా రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులు** 2024 జూన్ నుంచి రాష్ట్రానికి 714 ప్రాజెక్టుల రూపంలో రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల ప్రాజెక్టులకు అనుమతులు పూర్తయ్యాయని, రూ.4.7 లక్షల కోట్ల ప్రాజెక్టులు కార్యరూపంలోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7.1 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. పరిశ్రమలు వాస్తవంగా ప్రారంభమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. **పర్యావరణ పరిరక్షణతో సమగ్ర అభివృద్ధి**కాకినాడలో నౌకా నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్, ఆహార శుద్ధి, ఆక్వా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని పారిశ్రామికవేత్తలను కోరారు. రాష్ట్ర తీర ప్రాంత పరిరక్షణతోపాటు పచ్చదనం పెంపునకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పర్యావరణహిత పారిశ్రామిక విధానాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, హరీష్ మాధుర్, సానా సతీష్ బాబు, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, సీఐఐ ఆంధ్రప్రదేశ్ వైస్ ఛైర్మన్ సాంబశివరావు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాటి వల్ల న్యాయస్థానాల విధులకు అంతరాయం కలగకూడదని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా అక్టోబర్ 10న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా న్యాయవాదులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా న్యాయవాదులు ఎదుర్కొన్న ఇబ్బందులను సీనియర్ న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, శాంతియుతంగా నిరసనలు తెలిపేందుకు ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే కోర్టు కార్యకలాపాలకు ఆటంకం కలిగించరాదని స్పష్టం చేశారు. న్యాయవాదులు, సిబ్బంది, కక్షిదారుల స్వేచ్ఛాయుత రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లను తదుపరి విచారణ కోసం ధర్మాసనం మంగళవారానికి వాయిదా వేసింది.

## భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమవుతున్నాయి: కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ,అక్టోబర్ 12 :** కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంస్థలను లక్ష్యంగా చేసుకుంటోందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ చేతులు కలుపు తున్నాయని, దేశభక్తుల ంతా ఏకమవుతారని వ్యాఖ్యానించారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాజీనామా చేయాలంటూ కేరళ కాంగ్రెస్ సామాజిక మాధ్యమంలో చేసిన వ్యాఖ్యలపై రిజిజు స్పందించారు. ఢిల్లీలో ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతలు తన పరిధిలోని అంశం కాదని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కేరళ కాంగ్రెస్ ఆయన రాజీనామాను డిమాండ్ చేసింది. అనంతరం ఆ పోస్టును తొలగించింది. ఈ పరిణామంపై రిజిజు తీవ్రంగా స్పందిస్తూ, ఎన్నికల సంఘం తర్వాత కాంగ్రెస్ తదుపరి లక్ష్యం న్యాయవ్యవస్థేనని తాను గతంలోనే చెప్పానన్నారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్, భాజపా మధ్య రాజకీయ విమర్శలు మరింత వేడెక్కాయి.

## ఎల్‌నినోపై ప్రభుత్వానికి స్పష్టమైన కార్యాచరణ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యాసంగి పంటలు వేయవద్దని సూచిస్తే రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఉపాధి లేక ప్రజలు మళ్లీ వలసలు వెళ్లే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు రైతులకు అందాల్సిన పథకాలపై స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగానికి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులు, కూలీలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## 41 బార్ల అనుమతుల కోసం 2,200 దరఖాస్తులు



**హైదరాబాద్,అక్టోబర్ 12 :** తెలంగాణలో కొత్త బార్ల ఏర్పాటు కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ఆబ్కారీ శాఖ జారీ చేసిన ప్రకటన ప్రకారం 41 బార్ల అనుమతుల కోసం సుమారు 2,200 దరఖాస్తులు అందాయి. దరఖాస్తుల స్వీకరణకు సోమవారం చివరి రోజు కావడంతో సంబంధిత కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. మొత్తం 41 బార్లలో 14 హైదరాబాద్ నగర ప్రధాన ప్రాంతంలో ఉండగా, మిగిలిన 27 బార్లను ఇతర నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల పరిధిలో ఏర్పాటు చేయనున్నారు. దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగేందుకు ఆబ్కారీ కమిషనర్ కార్యాలయంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని సంబంధిత కార్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష రుసుముగా నిర్ణయించారు. కొత్త బార్ల ఏర్పాటుకు ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడంతో అనుమతుల కేటాయింపుపై ఆసక్తి నెలకొంది. తదుపరి దశలో దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులకు అనుమతులు కేటాయించేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

## ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

(మొదటి పేజీ తరువాయి)

మాథుర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌కు తమిళనాడు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ రామ్, కర్ణాటక గవర్నర్‌గా డాక్టర్ సుధా యాదవ్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా డాక్టర్ ధాల్ సింగ్ బిసేన్, సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్‌ను నియమించారు. **నలుగురికి కొత్త బాధ్యతలు** ఈ నియామకాల్లో భాగంగా బ్రజ్ మోహన్ రామ్, సుధా యాదవ్, ధాల్ సింగ్ బిసేన్, దుష్యంత్ గౌతమ్‌లకు కొత్తగా గవర్నర్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు ఓం ప్రకాశ్ మాథుర్, రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌లను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేశారు. ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను నిర్వహించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు రాష్ట్రపతి భవన్ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల మార్పులతో ఆయా రాష్ట్రాల రాజ్యాంగపరమైన వ్యవహారాల్లో కొత్త నియామకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారికంగా తమ విధులను ప్రారంభించనున్నారు.

## దేశవ్యాప్తంగా 5 వేల ఆలయాల నిర్మాణానికి భారీ ప్రణాళిక

**అమరావతి: అక్టోబర్ 12 :** దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత విస్తరించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని ప్రోత్సహించే దిశగా 5 వేల ఆలయాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. ఈ లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు నివసించే ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆలయాల నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, అర్హమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ఆవాసాలు, మత్స్యకారుల నివాస ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీల్లో ఆలయాలు నిర్మించడం ద్వారా స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న స్థలాలు, నిర్మాణానికి అవసరమైన సదుపాయాలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి 28 జిల్లాల్లోని 161 నియోజకవర్గాల నుంచి మొత్తం 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందినట్లు అధికారులు వెల్లడించారు. వాటిలో 967 ఆలయాల నిర్మాణం ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన ఆలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాల గుర్తింపు, అనుమతులు, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయాల నిర్మాణం కేవలం భవనాల ఏర్పాటుకే పరిమితం కాకుండా, స్థానిక ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు, అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని 2028 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. ఆలయాల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కావాల్సిన పనుల వివరాలను సేకరించి తదుపరి కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరితే వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు స్థానికంగానే ఆలయాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## సీఈసీపై జనాగ్రహం..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష నాయకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. పోలీసులు భారీగా మోహరించి ర్యాలీని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సుప్రీంకోర్టుకు సమీపంలో నిరసనకారులను పోలీసులు నిలువరించారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతిపక్ష నేతలు స్పష్టం చేశారు.

## ఎన్నికల్లో ఓటమి భయంతోనే 'సర్' అమలు

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ముఖ్యమని, అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఓటు హక్కు కోల్పోతే పేదలు తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని పేర్కొంటూ, దాని వ్యవహారశైలిపై అనుమానాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల సంఘం నియామక విధానంలో ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక ప్రక్రియ నుంచి తొలగించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. భారతీయ జనతా పార్టీ మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలను పెంచుతోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో తమకు అనుకూలంగా లేని ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారన్నది ఆయన ప్రధాన ఆరోపణ. కృత్రిమ మేధ సాయంతో భాజపాకు వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగిస్తున్నారని కూడా ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి వచ్చిన అధికారిక నిర్ధారణను ఆయన ప్రస్తావించలేదు. గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వినిపించిన నినాదాల తరహాలోనే ఇప్పుడు 'సర్ వెనక్కి వెళ్లాలి' అనే నినాదంతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తాం: కవిత

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని కవిత అన్నారు. మహిళా నాయకులతో కలిసి బతుకమ్మలు పేర్చి, పాటలు పాడారు. అనంతరం గౌరమ్మకు పూజలు చేసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ పండుగ ద్వారా మహిళలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి కృషి చేశామని గుర్తుచేశారు. బతుకమ్మ పాటలను నేర్చుకుని భావితరాలకు అందించాలని, తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

# బాధితురాలికి పోగొట్టుకున్న పర్సు అప్పగింత

**రూ.4 వేల నగదుతో కూడిన పర్సును తిరిగి అందజేసిన మట్వాడా పోలీసులు**



**వరంగల్ :**వరంగల్ నారద అక్టోబర్ 12వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి దేవాలయం వద్ద పోగొట్టుకున్న నగదుతో కూడిన పర్సును మట్వాడా పోలీసులు బాధితురాలికి తిరిగి అప్పగించారు. భువనగిరికి చెందిన అంకం సక్కుబాయి భద్రకాళి దేవాలయం వద్ద తన పర్సును పోగొట్టుకున్నారు. ఆ పర్సులో రూ.4 వేల నగదు ఉంది.మట్వాడా పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా అసిస్టెంట్ సబ్‌ఇ న్స్పెక్టర్ (డబ్ల్యూఏఎస్ఐ) కమల బాధితురా లు అంకం సక్కుబాయికి నగదుతో కూడిన పర్సును తిరిగి అందజేశారు.పోగొట్టుకున్న నగదును తిరిగి అందజేయడంలో మట్వాడా పోలీసులు చూపిన బాధ్యతాయుతమైన చర్య అభినందనీయంగా నిలిచింది.

# నూతన ఎస్సైగా శ్రావణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**నెక్కొండ అక్టోబర్ 12**, నెక్కొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్రావణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయనున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మండలంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా విధులు నిర్వహించనున్నారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి చర్చ: కొత్తగూడెం , రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శైలేష్‌కు రజత పతకం



**కొత్తగూడెం:** 12వ తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ మీట్--2026లో అండర్--12 బాలుర కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలో కొత్తగూడెంకు చెందిన బి. శైలేష్ రజత పతకం సాధించాడు. ఆసిఫాబాద్‌లోని టి.డబ్ల్యూ. మోడల్ స్కూల్ (గర్ల్స్) వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో 37.44 మీటర్ల దూరం విసిరి రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శైలేష్‌కు స్వయంగా మెడల్ వేసి సత్కరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్, పల్లె పల్లెకు ఆటా కార్యనిర్వాహకులు శైలేష్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.శైలేష్ సాధించిన విజయంపై కోచ్ డి. మల్లికార్జున రావు, ఎస్.కె. రియాజ్ పాషా హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుడి కృషి, క్రమశిక్షణ, నిరంతర సాధన ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు.

# గోవర్ధనగిరి సర్పంచ్‌పై కలెక్టరేట్‌లో ఫిర్యాదు



**చర్చ:-హుస్నాబాద్/ అక్కన్నపేట :** అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామ సర్పంచ్ పెండల రమ భర్త బాల కొమురయ్యపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు.గ్రామపంచాయతీ సమస్యలపై ప్రశ్నించిన వార్డు సభ్యుడు చంటిపై దాడి చేసినట్లు ఫోరం ప్రతినిధులు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ ఫిర్యాదు సమర్పణలో ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ముక్క అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె రాజు, వార్డు సభ్యులు గొర్ల రమేష్, బత్తుల సతీష్, అనరాసి నాగరాజు, మ్యాకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కెర్ల రవీందర్‌కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కక్కెర్ల రవీందర్ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ టీచర్ నేషనల్ అవార్డు--2026కు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డును ప్రదానం చేయనుంది. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న రవీందర్.. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల సంఖ్య పెంపు, ఆంగ్ల మాధ్యమ బోధన, నాణ్యమైన విద్య అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు.సోమవారం హైదరాబాద్‌లో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆయనకు అవార్డు ఎంపిక పత్రాన్ని అందజేశారు. నవంబరు 15న ఢిల్లీలో జరిగే అకాడమీ 20వ జాతీయ సదస్సులో అవార్డును ప్రదానం చేయనున్నారు. తన ఎంపికకు సహకరించిన అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముక్కెర సంపత్‌కుమార్‌కు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి



**చర్చ:- హుస్నాబాద్ :**సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు సూచించారు. రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సోమవారం హుస్నాబాద్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోని 315 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని, త్వరలో కరువు మండలాలను ప్రకటించే అవకాశం ఉందని తెలిపారు. బిందు సేద్యంతో ఆయిల్‌పామ్ తోటలు, కూరగాయలు, ఇతర స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. ఇంకుడు గుంతలు, నీటి కుంటలు ఏర్పాటు చేయడంతోపాటు బోరుబావుల రీఛార్జ్ ద్వారా భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రైతులతో కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని, రైతులు నష్టపోకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ధర్నా,రాస్తారోకో




**చర్చ:- హుస్నాబాద్:** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. విద్యుత్ కోతలు, లో వోల్టేజీ సమస్యలను పరిష్కరించి వ్యవసాయానికి రోజుకు 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి ఆయన ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం, సబ్‌స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కనీసం నాలుగు గంటలు కూడా సక్రమంగా సరఫరా కావడం లేదని ఆరోపించారు. తరచూ విద్యుత్ కోతలు, లో వోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేశామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.ప్రజాపాలన పేరుతో ప్రచారం చేసుకోవడం కాదని, రైతులకు అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చేతికందే దశలో ఉన్న పంటలకు సాగునీరు అందించేందుకు అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని, రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని సతీష్ కుమార్ స్పష్టం చేశారు. అనంతరం ఎస్పీడీసీఎల్ హుస్నాబాద్ డి ఈ అధికారికి వినతి పత్రం సమర్పించి హుస్నాబాద్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్ ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు.. ప్రజా నాయకుడు

- మహనీయుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు
- శివాజీ వీరత్వం, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శం
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12:**
ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని, ఆయన ఒక మత నాయకుడు కాదని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప ప్రజా నాయకుడని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్ప వీరుడిగానే కాకుండా సమర్థవంతమైన పరిపాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రజల సంక్షేమం, రాజ్య రక్షణ, సుపరిపాలనకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదన్నారు.

**శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంది**

ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం మతపరమైన కోణంలో ప్రచారం చేస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లింలు కూడా కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి ముస్లిం అధికారులు ఆయన పరిపాలనలో ఉన్నత స్థానాల్లో పనిచేశారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శివాజీ పాలన సాగించారని అన్నారు.

**రాజ్యాల మధ్య యుద్ధాలకు మతం రంగు పులమొద్దు**

శివాజీ మహారాజ్ తన రాజ్య రక్షణ కోసం ఇతర పాలకులతో యుద్ధాలు చేశారే తప్ప, ముస్లిం ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయలేదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అప్పటి రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలను మతపరమైన ఘర్షణలుగా చిత్రీకరించడం చరిత్రను తప్పుగా అర్థం చేసుకోవడమేనని అన్నారు. శివాజీ మహారాజ్‌ను అన్ని వర్గాల ప్రజలు గౌరవించాల్సిన గొప్ప చారిత్రక నాయకుడిగా అభివర్ణించారు.

**యువతకు శివాజీ చరిత్ర ఆదర్శం**

నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ధైర్యసాహసాలు, వీరత్వం, పరిపాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహనీయుల చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.

# నెలాఖరులోగా భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

- భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి
- గ్రామాల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు సర్వే పూర్తి చేయాలి
- రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశాలు



**హనుమకొండ అక్టోబర్ 12**
జిల్లాలో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవితో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూముల కొలతల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, భూముల రీసర్వే పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని భూముల కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అందుబాటులో ఉన్న రోవర్లు, ఆధునిక సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.సర్వేయర్లు క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేసి గ్రామాల్లో భూముల కొలతల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం, భూముల రీసర్వే పనుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, పరకాల ఆర్డీవో డి.ఎస్. వెంకన్న, భూముల కొలతల శాఖ సహాయ సంచాలకులు నూర్ సింగ్, వివిధ మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో నేత్రపర్వంగా శ్రీవారి ఆలయ భూమిపూజ మహోత్సవం

**ఖమ్మం జిల్లా, అక్టోబరు 12 ():** ఖమ్మం నగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ భూమిపూజ మహోత్సవాన్ని (సోమవారం) అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఈ మహోత్సవ ఏర్పాట్లను స్వయంగా మంత్రి తుమ్మల పర్యవేక్షించారు. 50 వేల మంది భక్తులకు భోజనం, స్వామివారి మహాప్రసాదం అందజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న రామానుజ చిన్నజీయర్ స్వామివారి పర్యవేక్షణలో భూమిపూజ మహోత్సవం, శిలాన్యాస పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల, టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మంలో ఈ ఆలయం నిర్మించడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. ఈ మహత్కార్యానికి, భద్రాచల రామాలయం పునర్నిర్మాణానికి చిన్న జీయర్ స్వామి అంకురార్పణ చేశారని ప్రస్తావించారు. వేంకటేశ్వరస్వామి నిర్మాణం చిన్నజీయర్ స్వామి మంగళాశాసనంతో జరుగుతోందని తెలిపారు. చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఏ కార్యక్రమం చేపట్టిన దిగ్విజయం అవుతుందని వ్యాఖ్యానించారు. ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్



నాయుడులకు కృతజ్ఞతలు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారతదేశం సుభిక్షంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేషంగా కృషి చేశారని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి వ్యాఖ్యానించారు. ఈ మహోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి తుమ్మలది ధార్మిక కుటుంబమని.. వారికి శ్రీవారు ఎల్లవేళలా అండగా ఉండాలని మంగళాశాసనం చేస్తున్నామని అన్నారు. ఖమ్మంలో ఆరాధనలు అందుకోవటానికి ఇక్కడకు రావటం జరిగిందని తెలిపారు. శిలాన్యాస కార్యక్రమంలో మనమంతా పాల్గొనడం అదృష్టమని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా రెండు తెలుగు రాష్ట్రాలకు మధ్యలో ఉందని వెల్లడించారు. ఇరు రాష్ట్రాలు రాజకీయంగా వేర్వేరు అయినా భక్తి విషయంలో ఒక్కటేనని చెప్పారు. ఖమ్మంలో టీటీడీ ఆలయం నిర్మించడానికి ముందుకు వచ్చి అనుమతి ఇచ్చిన ఛైర్మన్ బీఆర్ నాయుడుకు మంగళాశాసనం చేస్తున్నామని అన్నారు. శ్రీనివాసుడు ఖమ్మంలో మొదటి అడుగు వేశారని తెలిపారు. శ్రీవారు ఆశ్వీజమాసం (సోమవారం) తిరుమల కొండపైకి వచ్చారని ప్రస్తావించారు. ఖమ్మంలో స్వామి అడుగుపెట్టారని అన్నారు. రామానుజచార్యుల వారు ప్రతి శుక్రవారం అభిషేకం చేసే క్రతువు ఏర్పాటు చేశారని చిన్నజీయర్ స్వామి పట్టువదలని విక్రమార్కుడిలా మంత్రి తుమ్మల ఈ ఆలయ నిర్మాణానికి కృషి చేశారు: బీఆర్ నాయుడుభారతదేశవ్యాప్తంగా ఐదువేల ఆలయాలను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిందని టీటీడీ విక్రమార్కుడిలా మంత్రి తుమ్మల ఈ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేశారని కొనియాడారు. అస్సాం, బిహార్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో శ్రీనివాసుడి ఆలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి ఇంత విలువైన భూమి కేటాయించడం సంతోషమని అన్నారు. శ్రీవారి నిర్మాణానికి భక్తులు విశేషంగా సహకారం అందిస్తున్నారని బీఆర్ నాయుడు తెలిపారు.

# 'ఫసల్ బీమా అమలు చేయాల్సిందే'.. రేవంత్ సర్కార్‌కు రాంచందర్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 12:**



2014కు ముందు దేశంలో అనేక కుంభకోణాలు చూశామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. (సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రోడ్లు, రైల్వే, ఎయిర్ వేస్‌ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగా ణకు 12 ఏళ్లలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని చెప్పారు. 41 రైల్వే స్టేషన్లను ఆధునీకీకరించారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నా అని.. ఓట్ డిలీట్ అయిన వాళ్లలో పది మందిని ఎన్నికల కమిషన్ కార్యాలయానికి తీసుకురావాలన్నారు. ఒసామా బిన్ లాడెన్ వారసులు కాంగ్రెస్ పార్టీ నేతలు అంటూ రాంచందర్ రావు విరుచుకుపడ్డారు. దేవుళ్లను ఎగతాళి చేయొద్దని.. హిందువులు ఆగ్రహంతో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. రైతులు చనిపోతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్లారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేసే పిచ్చి తుగ్లక్ పనులకు పోతారా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజలు, రైతుల మీద ఉన్న ప్రేమ ఇదేనా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# బొల్లారం చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు.

**హైదరాబాద్, అక్టోబర్ 12:**



భాగ్యనగరం బొల్లారం పరిధిలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఐదేళ్ల చిన్నారి కిడ్నాప్, హత్య కేసును మల్కాజ్‌గిరి పోలీసులు ఛేదించారు. గేటెడ్ కమ్యూనిటీలో పనిచేసే ఓ సెక్యూరిటీ గార్డ్ ఈ హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియా సమావేశంలో వెల్లడించారు. 'బొల్లారం పరిధిలోని సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్ ఐదేళ్ల కుమార్తె ఆరేలియా.. అక్టోబర్ 10న సాయంత్రం వేళ కిడ్నాప్‌కు గురైంది. అదే రోజు రాత్రి 7:45 గంటల సమయంలో రూ.20 లక్షలు డిమాండ్ చేస్తూ కిడ్నాపర్.. చిన్నారి తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. ఈ మేరకు చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా.. మల్కాజ్‌గిరి, ఎస్‌ఓటి, క్రైమ్స్, స్పెషల్ బ్రాంచ్‌లతో కూడిన పది ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం. అయినా ఫలితం లేకపోయింది. సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేశాం. 4 గంటల్లో 130 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాం. ఎక్కడా చిన్నారి ఆచూకీ కనిపించకపోవడంతో.. గేటెడ్ కమ్యూనిటీ అంతా గాలించగా సెల్లార్‌లోని నీటితొట్టెలో చిన్నారి మృతదేహం కనిపించింది. ఈ మేరకు అనుమానం వచ్చి సెక్యూరిటీ గార్డులను విచారణ చేయగా.. అసలు నిజం బయటపడింది.

# రహదారి విస్తరణకు రూ.కోట్లు విలువైన స్థలం ఇస్తున్న నటుడు బాలకృష్ణ

**హైదరాబాద్:** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ రూ.1,090 కోట్ల వ్యయంతో చేపట్టాలనుకున్న హెచ్‌సిటీ ప్రాజెక్ట్ రద్దు కావడంతో ప్రత్యామ్నాయ ప్రాజెక్టులో భాగంగా ఎలివేటెడ్? కారిడార్?ను తెరపైకి తెచ్చారు. దాదాపు అంతే వ్యయంతో నాగార్జున సర్కిల్ ఎగువ నుంచి జూబ్లీహిల్స్‌చెక్‌పోస్టు వరకు 4.3 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్? కారిడార్ నిర్మించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో భాగంగా భూసేకరణ చేపట్టి పలు జంక్షన్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. భూసేకరణకు నటుడు బాలకృష్ణ అంగీకారంఆయా కూడళ్ల అభివృద్ధికి అవసరమైన భూసేకంకు నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, శబ్దాలయా స్టూడియో అధినేత శ్యాంప్రసాద్‌రెడ్డి, భవ్య నిర్మాణ సంస్థ అధినేత ఆనంద్?ప్రసాద్ అంగీకరించా రు.శబ్దాలయా స్టూడియో, ప్రసాద్ ల్యాబ్, కేబీఆర్ పార్కు ప్రధాన గేటు మార్గంలో జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీనికి శబ్దాలయ స్థలం 608 గజాలు అవసరమని గుర్తించారు. దాదాపు దాని విలువ రూ.30.40 కోట్లు విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. టీడీఆర్?కు శబ్దాలయ సంస్థ అంగీకరించింది. ఫిల్మ్‌నగర్ జంక్షన్‌ను అభివృద్ధి



చేయాలంటే భవ్య కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన 341.33 చ.గజాలు సేకరించాల్సి ఉంటుంది. ఈ స్థలం ఇచ్చేందుకు సంస్థ యజమాని ఆనంద్‌ప్రసాద్ అంగీకరించడంతో ప్రధాన జంక్షన్? అభివృద్ధికి మార్గం సుగమం అయ్యింది. బంజారాహిల్స్ నుంచి హైటెక్‌సిటీ వైపు వెళ్లేందుకు రోడ్డు నంబరు 45 కూడలి కీలకం. ఇక్కడే సినీ నటుడు బాలకృష్ణ నివాసం ఉంది. ఈ కూడలి అభివృద్ధికి బాలకృష్ణ నివాసంలో 862.77 చ.గజాల స్థలం సేకరించాలని నిర్ణయించారు. దీనికి బాలకృష్ణ అంగీకరించారని అధికారులు వెల్లడించారు. ఈ స్థలాన్ని తీసుకోవడం ద్వారా బాలకృష్ణ కూడా అక్కడి నుంచి నివాసం మార్చుతారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇంటితో ఆయనకు సెంటిమెంట్ ఉన్నట్లు పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. గతంలో ఎన్టీఆర్ ఇక్కడే అభిమానులను కలిసే వారని గుర్తు చేసుకుంటున్నారు. రద్దయిన ప్రాజెక్ట్‌కు బదులుగా ఎలివేటెడ్ కారిడార్‌కబీఆర్‌పార్కు చుట్టూ ఫైవంతెనలు కట్టాలని 2016లో గత బీఆర్ఎస్ సర్కారు పనులను పూనుకుంది. పర్యావరణ ప్రేమికులు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, కోర్టులను ఆశ్రయించడంతో సర్కారు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టింది. అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్లు మార్చి పనులు చేపట్టాలని భావించింది. దీంతో మళ్లీ వాకర్స్? అసోసియేషన్లు కోర్టులను ఆశ్రయించాయి. సుప్రీంకోర్టులో ప్రస్తుతం పార్కులోని చెట్ల తొలగింపునకు సంబంధించిన కేసు ఇప్పటికీ విచారణలో ఉంది. మరోవైపు భూసేకరణకు అవసరమైన ఆస్తుల సేకరణ అధికారులకు పెద్ద సవాలుగా మారింది.

# సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుంది

**హైదరాబాద్:**



సర్(ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ఎన్నికల సంఘంపై మర్యలు చేశారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపుతో ఢిల్లీలో నిరసనకు దిగారు. సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్' ఉపయోగించుకొని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని.. అర్హులైన ఓటర్లను తొలగించిందని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోందని ఫైర్ అయ్యారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతన్న ధర్నాలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. సర్‌ను రద్దు చేయాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పిలుపునిచ్చారని వ్యాఖ్యానించారు. సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆగ్రహించారు. ఎన్నికల కార్యాలయం పక్షపాతం చూపిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, పిలుపుతో ప్రజాస్వామ్య గొంతును వినిపించేందుకు తాము ఢిల్లీ వచ్చామని తెలిపారు. కేంద్రం, సీఈసీపై తమ నిరసన తెలియజేస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దొంగ దారిన అధికారంలోకి రావాల ని బీజేపీ ప్రయత్నం చేస్తోంది: మంత్రి వాకిటి శ్రీహరిబీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోం దని మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుడి ఓటు హక్కును కాపాడేలా తాము పోరాటం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పిలుపుమేరకు తాము ఢిల్లీకి వచ్చామని వెల్లడించారు. 'సర్' ద్వారా ఓట్లు తొలగించి ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని మోదీ సర్కార్ ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. అన్ని చోరీలు అయిపోయాయ ని.. ఇప్పుడు ఓట్ల చోరీ చేస్తోందని ఆగ్రహించారు. దొంగ దారిన అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి దుయ్యబట్టా రు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు ఆందోళన చేస్తాం: మహేశ్ గౌడ్‌సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు ఆందోళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షా 'సర్'ను వాడుకొని ఎన్నికల్లో గెలిచారని ధ్వజమెత్తారు. అధికారంలో ఎప్పటికీ ఉండాలనే ఆకాంక్షతో ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఇంత పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నా.. వారు కనీసం స్పందించట్లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లాల అధ్యక్షులు అందరు ఢిల్లీకి వచ్చి పోరాటం చేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# వ్యాపారి కిడ్నాప్ కేసులో బిగ్ ట్విస్ట్.. రూ. కోటిన్నర ఇచ్చి విడిపించారా..?

**హైదరాబాద్, అక్టోబరు 12 :** హైదరాబాద్ చిక్కడపల్లి బంగారం వ్యాపారి శ్రీనివాసరావును ఈనెల (అక్టోబరు) 5వ తేదీన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. రామంతపూర్‌లోని తన బంగారం షాపు నుంచి వ్యాపారిని తీసుకెళ్లారు. అయితే ఈ కేసులో బిగ్ ట్విస్ట్ నెలకొంది. కిడ్నాపర్లు డిమాండ్ చేసిన డబ్బులను ఇచ్చి శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు విడిపించుకున్నట్లుగా




పోలీసుల విచారణలో తేలింది. కాగా, కిడ్నాపర్లకు వ్యాపారి కుటుంబ సభ్యులు మొత్తంగా కోటిన్నర రూపాయలు ఇచ్చినట్లుగా సమాచారం. అయితే, కిడ్నాపర్ల చెర నుంచి తనంతట తానే బయటపడినట్లుగా పోలీసులకు శ్రీనివాసరావు అబద్ధం చెప్పినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ కేసు విషయంలో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో వేగం పెంచిన పోలీసులు కిడ్నాపర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీనివాసరావును ఏడుగురు ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారని గుర్తించారు. ఈ ఏడుగురిలో ఆరుగురిని సాంకేతిక ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శ్రీనివాసరావును కిడ్నాప్ చేసి కుటుంబ సభ్యులను కిడ్నాపర్లు తొలుత కోటి రూపాయలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో 6వ తేదీ ఉదయం ఆ నగదుతో కాళీమాత ఆలయం వద్దకు రావాలని కిడ్నాపర్లు సూచించారు. నిందితులను మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టి కీలక విషయాలు వెల్లడించే అవకాశం ఉంది.

# విద్యుత్ కోతలపై రాయపోల్ మండలంలో రైతుల ధర్నా

**రాయపోల్ ::**



వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం చేగుంట--గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకునిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగేవిద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక ఎసమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

# మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరలపై పునరాలోచన.. సమీక్షకు తెలంగాణ సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్:** విమర్శలతో వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరల పునఃసమీక్షకు నిర్ణయం ప్రస్తుత నెలవారీ ఛార్జీ రూ.8,500గా ఉండటంపై అభ్యంతరాలు సామాన్యులకు అందుబాటులోకి తెస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో అధికారులతో సమావేశమై తుది నిర్ణయం హైదరాబాద్‌లో మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఇటీవల ప్రవేశపెట్టిన 'కామన్ మొబిలిటీ కార్డ్' ధరలపై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంపై ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో, ఛార్జీలను సమీక్షించాలని సర్కార్ నిర్ణయించింది. సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరలను మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 2న ఈ కామన్ కార్డ్‌ను ప్రారంభించారు. అయితే, దీని ధరలు సామాన్యులకు పెనుభారంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన మేరకు ఛార్జీల సమీక్షకు నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం తెలిపారు. త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై, ధరలను తగ్గించే విషయంపై చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, రోజువారీ పాస్ ధర రూ.400, నెలవారీ పాస్ ధర రూ.8,500గా ఉంది. నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.7,000, ఆర్టీసీకి రూ.1,500గా విభజించారు. కార్డు తీసుకునేటప్పుడు రూ.100 రిఫండబుల్ డిపాజిట్ కూడా చెల్లించాలి. అధికారులతో జరగబోయే సమావేశం తర్వాత కొత్త ధరలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే, సమీక్ష ఎప్పటిలోగా పూర్తవుతుంది, కొత్త ధరలు ఏ మేరకు తగ్గుతాయనే దానిపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.



# ఏపీ రైతు బజార్లలో తక్కువ ధరకే బియ్యం.. కిలో రూ.49కే బీపీటీ సన్నాలు



**విజయవాడ, అక్టోబర్ 12:** ప్రజలకు తక్కువ ధరకే బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. (సోమవారం) భవానీపురం రైతు బజార్‌లో బియ్యం పంపిణీని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా నిత్యావసర సరకులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం లోతుగా కసరత్తు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 151 రైతు బజార్లలో బీపీటీ సన్న రకం బియ్యం కేజీ రూ.49 చొప్పున 26 కేజీల బ్యాగ్‌లో ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు ఎక్కువగా కోరుకునే నెల్లూరు కేఎన్ఎం వెరైటీ బియ్యం మార్కెట్లో రూ.85 ఉండగా, కేవలం రూ. 50 కే పౌరసరఫరాల శాఖ ద్వారా ఇస్తున్నామని చెప్పారు. నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అందుబాటులో ఉంచామన్నారు. మార్కెట్లో రూ.50 వరకు ఉన్న గోధుమ పిండిని కేవలం రూ.25 కే వినియోగదారులకు అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరకే సరఫరా చేస్తామని నాదెండ్ల తెలిపారు. మార్కెట్లో ఉల్లిపాయల నాణ్యతపై వస్తున్న విమర్శలను దృష్టిలో ఉంచుకుని, నాగ్‌పూర్ నుంచి నాణ్యమైన ఉల్లిపాయలను తెప్పించి రూ.35 కేజీ చొప్పున ఈరోజు నుంచి అన్ని రైతుబజార్లలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే లక్ష మెట్రిక్ టన్నుల కందిపప్పును కూడా డీమార్ట్ ధరకంటే 35 శాతం తక్కువ ధరకు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై గాయత్రీ దేవి దర్శనం – తొలిరోజు లక్ష మంది పైగా భక్తులు

**విజయవాడ:** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గాయత్రిని మించిన మంత్రం లేదు, తల్లిని మించిన దైవం లేదని శాస్త్రాలు చెబుతున్నాయి. గానం చేసిన వారిని కాపాడుతుంది కనుక ఈ మంత్రానికి గాయత్రి అనే పేరు. గాయత్రీదేవి వేదమాత. అన్ని మంత్రాలకు మూలశక్తి. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఉచితంగా అన్ని క్యూలైన్లలో నుంచి భక్తులకు అనుమతి ఇస్తున్నారు. తొలి రోజు అమ్మవారిని లక్షమందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. వీవీఐపీల పట్ల అలక్ష్యం : దుర్గనవరాత్రుల ఉత్సవ అధికారి ఆజాదీపై వేటు పడింది. తొలి రోజు దర్శనాల సమయంలో వీవీఐపీల పట్ల అలక్ష్యం చేసినట్లు సీఎంవోకు ఫిర్యాదు అందింది. దీంతో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఆయన



స్థానంలో ఉత్సవ అధికారిగా త్రినేదరావును నియమించారు. వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన నేడు గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మను విశాఖ ఎంపీ భరత్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ భరత్ తెలిపారు. లోకకల్యాణం కోసం : సకల మంత్రాలకూ మూలశక్తి, వేదమాత అయిన గాయత్రి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చే రోజున, వేద విద్యను అభ్యసిస్తున్న వటువులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ఒకేసారి పదుల సంఖ్యలో బాలలు తమ గురువులతో కలసి జగన్మాతను దర్శించుకోవడం ఒక అద్భుతమైన, ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది. వేదమాత సన్నిధిలో వేద బాలలు ముత్యాల హారాలు, దివ్య ఆభరణాలతో ప్రకాశించే గాయత్రి దేవిని దర్శించుకోవడానికి సాంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చారు. కాపాడటం కోసం చిన్న వయసులోనే లౌకిక సుఖాలను పక్కనబెట్టి, గురుకులాల్లో క్రమశిక్షణతో వేదాలను నేర్చుకుంటున్న ఈ బాలల రాకతో ఆలయ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి సన్నిధిలో ఈ బాలలు ఏకస్వరంతో, స్పష్టమైన ఉచ్ఛారణతో వేదాలు పఠించారు.

# విజయవాడ ఉత్సవ్ 2.0 – కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు ఫిదా

**విజయవాడ:** కృష్ణాతీరాన బాణసంచా వెలుగులు వేదికలపై కళాకారుల హోరెత్తించే ప్రదర్శనలు ఎటుచూసినా ఉత్సాహం అడుగడుగునా ఆనం దోత్సాహాలు! ఇలా విజయవాడ నగరం ఉత్స వాల హోరులో మునిగిపోయింది. కృష్ణానది తీరం నుంచి సింగ్‌నగర్ వరకు సంబరాల జోష్ మిన్నంటింది. అంగరంగ వైభవంగా ప్రారం భమైన విజయవాడ ఉత్సవ్-2 నగరవాసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బాణసంచా కాంత ులు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో బెజవాడ పండుగ శోభను సంతరించుకుంది. కళాకారుల ఆటపాటలకు నగరవాసులు ఫిదా అయ్యారు. ఉత్సవాల జోరుతో విజయవాడ ఊగిపోయింది. పున్నమి ఘాట్ వేదికగా : విజయవాడలో కృష్ణా నదీ తీరాన పున్నమి ఘాట్ వేదికగా విజయవాడ ఉత్సవ్ 2.0 అట్టహాసంగా ప్రారంభమైంది. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, కల్చరల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ తేజస్వి సహా పలువురు నగర ప్రముఖులు ఉత్సవ్‌లో భాగమయ్యారు. విజయవాడ ప్రజలే అంబాసిడర్లు : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో విజయవాడ ఉత్సవ్ వేడుకలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరుతున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ వేడుకలకు విజయవాడ ప్రజలే అసలైన బ్రాండ్ అంబాసిడర్లని, స్థానిక కళాకారులు, యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఎంతో అవసరమని చెప్పారు. కృష్ణమ్మ పరవళ్లు, దుర్గమ్మ ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయయని హోంమంత్రి అనిత కొనియాడారు. విజయవాడ ఆతిథ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడమే ఉత్సవ్ ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ ఉత్సవ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను అవార్డుగా భావిస్తున్నామన్నారు. కాప్రేడ్ కళ్యాణ్ చిత్ర బృందం సందడి : పున్నమి ఘాట్ సహా విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో తొలిరోజు నిర్వహించిన కార్యక్రమాలు అదరహో అనిపించాయి. దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఒకదానిని మించి మరొకటి అనేలా సాగిన ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. గీతా మాధురి లైవ్ కా న్సర్ట్ నగర వాసులను ఉర్రూతలూగించింది. మాస్ పాటలతో స్టేడియం దద్దరిల్లింది. నగర వాసుల కేరింతలు : దసరా సెలవులు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన నగర వాసులంతా కుటుంబ సమేతంగా విజయవాడ ఉత్సవాలకు హాజరై ఆద్యంతం ప్రదర్శనలను ఆస్వాదించారు. విజయవాడ ఉత్సవ్ మొదటి సీజన్?కు మించి రెండవ సీజన్ ఉందని ప్రదర్శనలు ఒకదానిని మించి మరొకటి ఉన్నాయంటూ వాసులు కేరింతలు కొట్టారు.



# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎంపీ భరత్

**విజయవాడ, అక్టోబరు 12 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దసరా శరనవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. (సోమవారం) తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం ఎంపీ భరత్ (దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎంపీకి అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. విజయవాడలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడారు. దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతోమంది పేదలకు వైద్యం అందుతోందని వెల్లడించారు. ఇప్పుడు విజయవాడలో ఈ క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించి, పేదలకు వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు.




నందమూరి బాలకృష్ణ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎంపీ భరత్ పేర్కొన్నారు.

# వివేకా హత్య కేసు: ఈడీ విచారణకు హాజరైన శివశంకర్ రెడ్డి

**అమరావతి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 5వ నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాల యంలో విచారణకు హాజరయ్యారు. హత్య కేసుతో సంబంధం ఉన్న ఆర్థిక లావాదేవీల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈ హత్య వెనుక రూ.40 కోట్ల సుపారీ లావాదేవీ జరిగిందని సీబీఐ తన చార్జ్‌షీట్‌లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో హత్యకు సంబంధించిన ఆర్థిక మూలాలపై ఈడీ దృష్టి సారించింది. శివశంకర్ రెడ్డి ఈ కుట్రలో కీలకపాత్ర పోషించారని, నిధులను సమకూర్చుతానని హామీ ఇచ్చారని సీబీఐ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలోనే శివశంకర్ రెడ్డిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి గత ఆగస్టులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డితో పాటు శివశంకర్ రెడ్డి ఇళ్లలోనూ ఈడీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా, ఇదే కేసులో విచారణకు హాజరుకావాలని కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి ఈడీ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న ఆయన విచారణకు రానున్నారు.



# ఢిల్లీలో నిరసనల వేళ.. సీజేఐ కీలక ఆదేశాలు

**ఢిల్లీ, అక్టోబర్ 12:** సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు వరకు ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఢిల్లీ నిరసనల వేళ న్యాయవాదుల రాకపోకలకు సంబంధించి సుప్రీంకోర్టు సీజేఐ కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. నిరసనలు, ఆందోళనల పేరుతో న్యాయస్థానాల కార్యకలాపాలకు విఘాతం కలగకూడదని ఢిల్లీ పోలీసులకు సీజేఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భద్రతా ఆంక్షల వల్ల న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఇబ్బందులు పడకుండా రాకపోకలను సుగమం చేయాలన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజ్యాంగ అంశాలపై విచారణల ద్వారానే పరిష్కారం సాధ్యమని, ప్రత్యేక భేటీలు కుదరవని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. సీఈసీ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలంటూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమి కొద్దిరోజులుగా నిరసనలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈరోజు సీఈసీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ర్యాలీగా వెళ్లనున్నారు. ఈ ర్యాలీలో మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఇండియా కూటమి నేతలు, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు సహా వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ సీఎంలు, నేతలు పాల్గొననున్నారు.



యువత, విపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్ పిలుపునిచ్చారు. భారత ప్రజల తరఫున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం సమర్పిస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మరోసారి మెట్రో సేవలపై ఆంక్షలుమరోవైపు సుప్రీంకోర్టు మార్చ్ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మరోసారి ఢిల్లీలో మెట్రో సేవలపై ఆంక్షలు విధించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆరు మెట్రో స్టేషన్ల గేట్లు మూసి వేస్తున్నట్లు డీఎంఆర్‌సీ ప్రకటించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పటేల్ చౌక్, జన్‌పథ్, రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, బరాఖంబా స్టేషన్ల గేట్లను ఈరోజు మూసివేయనున్నారు.

# విజయవాడలో రెండు రోజులపాటు పర్యటించనున్న రాష్ట్రపతి.

**అమరావతి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్టోబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మను ఆమె దర్శించుకోనున్నారు. అలాగే, పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టడంతో పాటు పటిష్ట భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. అక్టోబర్ 14న కనకదుర్గమ్మ దర్శనం..రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్టోబర్ 14న సాయంత్రం 6:25 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ఆమె విజయవాడలోని ఇంద్రకీలాద్రికి వెళ్లి రాత్రి 7:20 గంటలకు శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ మేరకు ఆలయ పరిసరాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. 15న సరస్ మేళాకు ముఖ్య అతిథిగా..అక్టోబర్ 15న విజయవాడలోని పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాలో రాష్ట్రపతి పాల్గొంటారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, లఖ్‌పతి దీదీలతో నిర్వహించే విందు కార్యక్రమానికి హాజరవుతారు. మహిళా సాధికారత, స్వయం ఉపాధి, గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమం వేదిక కానుంది. రెండు రోజుల విజయవాడ పర్యటనను ముగించుకున్న అనంతరం ద్రౌపది ముర్ము అక్టోబర్ 15న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారు. సీఎస్ సమీక్ష..కాగా, రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ప్రోటోకాల్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. సూచించారు. భద్రత, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, వేదికల వద్ద ఏర్పాట్లు, అధికారుల విధుల వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.



# జగన్ కేసులపై సోమిరెడ్డి కీలక వ్యాఖ్యలు.. రోజంతా విచారణకు డిమాండ్

**అమరావతి:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నమోదైన కేసుల్లో కేవలం రోజువారీ విచారణ మాత్రమే కాకుండా, రోజంతా విచారణ జరగాలని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని ఆయన పూర్తిగా సమర్థించారు. ఈడీ పిటిషన్ వేయడం 100 శాతం సరైన చర్య అని, ఇది ఎప్పుడో జరగాల్సిందని సోమిరెడ్డి అన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద అవినీతి కేసు అని ఆయన అభివర్ణించారు. 2011లో సీబీఐ కేసులు నమోదు చేసి 15 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు విచారణ ప్రారంభం కాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రూ.43 వేల కోట్లకు పైగా అక్రమాస్తులు కూడగట్టారని సోమిరెడ్డి ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుపై నమోదైన కేసులు మూడేళ్లలోనే పూర్తయితే, జగన్ మాత్రం పదేళ్లుగా విచారణ నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. డిశ్చార్జి పిటిషన్ల పేరుతో కేసుల విచారణను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఈడీ హైకోర్టును ఆశ్రయిస్తే, జగన్ పత్రిక గొంతు చించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.



# జంతర్ మంతర్‌లో నిరసనకు CJP పట్టు- పోలీసులకు 24 గంటల డెడ్‌లైన్!

**న్యూ ఢిల్లీ :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి శాంతియుత నిరసన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సిద్ధమైంది. ఈ మేరకు అనుమతి కోరేందుకు పార్టీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా, రత్నా సింగ్ తదితరులు సోమవారం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. నిరసనకు తేదీ, వేదికను 24 గంటల్లోగా ఖరారు చేయాలని ఢిల్లీ పోలీసులను కోరారు. అనుమతి ఇవ్వకపోతే తామే మరో నిరసనకు పిలుపునిస్తామని తేల్చి చెప్పారు.జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసన నిర్వహించేందుకు అనుమతి కోరనున్నట్లు సీజేపీ నేత ఆశుతోష్ రాంకా ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. సోమవారం ఉదయం 10 గంటలకు తాను, సౌరవ్ దాస్, ఇతర పార్టీ నేతలతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్తామని తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు తేదీని 24 గంటల్లో కేటాయించాలని ఢిల్లీ పోలీసులను కోరనున్నట్లు పేర్కొన్నారు. ఆ గడువులోగా తేదీ ఖరారు చేయకపోతే తామే మరో ఆందోళనకు పిలుపునిస్తామని రంకా తన పోస్టులో స్పష్టం చేశారు.'నన్ను, నా కుటుంబాన్ని మానసికంగా వేధించారు'మరోవైపు ఢిల్లీ పోలీసులు తనతో పాటు తన కుటుంబాన్ని మానసికంగా వేధించారని అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఇటీవల తనను నిర్బంధించిన సమయంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ




పోలీలసులపై త . ఇటీవల తనను నిర్బంధించిన సమయంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. అర్ధరాత్రి వేళ పత్రాలపై సంతకం చేయాలని ఒత్తిడి తెచ్చారని, తనను ఎక్కడ ఉంచారో కుటుంబ సభ్యులకు, న్యాయవాదులకు కూడా సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టేందుకు సిద్ధమైన నేపథ్యంలో తనను నిర్బంధించారని తెలిపారు."మా నానమ్మ మరణించినట్లు చెప్పి అరెస్టు పత్రాలపై సంతకం చేయించేందుకు పోలీసులు ప్రయత్నించారు. తెల్లవారుజామున 3.30 గంటలకు నా వద్దకు పోలీసులు వచ్చి మా నానమ్మ మరణించారని, నేను అక్కడ ఉండాల్సిన అవసరం లేదని చెబుతూ అరెస్టు పత్రాలపై సంతకం చేయాలని కోరారు. అయితే, నేను సంతకం చేసేందుకు నిరాకరించా. అనంతరం తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని పోలీసులు ఒత్తిడి తెచ్చారు. అసలు రాత్రి 3.30 గంటలకు తల్లిదండ్రులకు ఎందుకు ఫోన్ చేయాలని ప్రశ్నించినా పోలీసులు పట్టించుకోలేదు. రోజంతా నన్ను నిర్బంధంలో పెట్టి, ఎక్కడ ఉంచారో చెప్పలేదు. నేను ఏ పోలీస్ స్టేషన్‌లో ఉన్నానో, దేశంలో ఏ ప్రాంతంలో ఉన్నానో కూడా తెలియని పరిస్థితి కల్పించారు. నా ఆచూకీ గురించి తల్లిదండ్రులకు, న్యాయవాదులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అర్ధరాత్రి వేళ ఉద్దేశపూర్వకంగా తల్లిదండ్రులకు ఫోన్ చేయించి వారిని ఆందోళనకు గురిచేయాలనుకున్నారు. నాకు జైలు శిక్ష పడబోతోందనే భయాన్ని కుటుంబ సభ్యుల్లో కలిగించేందుకు ప్రయత్నించారు. నన్ను నా కుటుంబాన్ని కూడా ఢిల్లీ పోలీసులు మానసికంగా వేధించారు. నేను ఎక్కడ ఉన్నాననే విషయాన్ని కుటుంబానికి ఎందుకు తెలియజేయలేదు. పోలీసులకు మానవత్వం లేదా"-- అభిజీత్ దీప్కే, సీజేపీ వ్యవస్థాపకుడు'న్యాయవాది వచ్చే వరకు సంతకం చేయను'ప్రజా శాంతికి భంగం కలిగించారనే ఆరోపణలతో కూడిన పత్రాలపై సంతకం చేయాలని పోలీసులు ఒత్తిడి తెచ్చారని దీప్కే తెలిపారు. నిరసనల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని ఆ పత్రాల్లో పేర్కొన్నట్లు చెప్పారని వెల్లడించారు. అయితే, నిరసనకు పోలీసులు ఎప్పుడు అనుమతి ఇచ్చారని తాను ప్రశ్నించినట్లు తెలిపారు. వ్యవస్థలను కొందరు అధికారులను రక్షించేందుకు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతి కోరుతున్నా పోలీసులు పదేపదే అనుమతి లేదని చెబుతున్నారని పేర్కొన్నారు.

## ఫారం-6 సవరణలను మేము ఆమోదించలేదు.. సుప్రీంకోర్టు స్పష్టీకరణ




**న్యూ ఢిల్లీ :**ఫారం-6పై వివాదం రాజుకున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు (సోమవారం) కీలక వ్యాఖ్యలు చేసింది. ఫారం-6 సవరణలను తాము ఎక్కడా ఆమోదించలేదని స్పష్టం చేసింది. ఈ సవర ణలకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని భారత ఎన్నికల సంఘం (ఈసీ) వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యాఖ్య లపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. బీహార్-సర్ తీర్పు సమయంలో అసలు కొత్త ఫారం-6 అందుబాటులోనే లేదని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. కొత్త ఫారం-6 డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానం తప్పుబట్టింది.కాగా ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుందంటూ పిటిషనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6లో ఈసీ మార్పులు చేసిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని తెలిపింది. చేశారో రికార్డులు చూసి తేలుస్తామని చెప్పింది. రికార్డుల పరిశీలన అనంతరం ఫారం-6 మార్పులపై స్పష్టత ఇస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది.

## సుప్రీం కోర్టును రాజకీయాల్లోకి లాగాలని చూడొద్దు



**న్యూ ఢిల్లీ :**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఓట్ల చోరీ అంశాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు వినతి పత్రం సమర్పించేందుకు సోమవారం సమ యం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు సీజేఐను అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిని జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ అంశంపై సీజేఐ స్పందించారు. ఇండి కూటమి నుంచి తనకు వచ్చిన అభ్యర్థనపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ కీలక నేతలు ఖర్గే, రాహుల్ గాంధీలకు మెయిల్ పంపినట్లు వెల్లడించారు.కేంద్ర ప్రధాన ఎన్నికల సంఘం విషయంలో వారు లేవనెత్తాలనుకున్న సమస్యలపై ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. విచారణలో ఉన్న అంశాలపై సమావేశం కావడం అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని సీజేఐ తెలిపారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశాలపై రాజకీయ నేతలతో సమావేశం కావాల్సిన అవసరం లేదని భావించి, వారికి అపాయింట్‌మెంట్ నిరాకరించినట్లు ఆయన వెల్లడించారు. పిటిషన్ విచారణకు రానున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు.

## సీజేఐ నిర్ణయాన్ని గౌరవిస్తాం- కానీ సుప్రీంకోర్టుకు మార్చ్ చేస్తాం

**న్యూ ఢిల్లీ :** ఎన్నికల అక్రమాల ఆరోపణలపై వినతిపత్రం సమర్పించేందుకు సమావేశం కావాలన్న ఇండియా కూటమి నేతల అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించారు. ఈ వ్యవహారం ఇప్పటికే న్యాయస్థానం విచారణ పరిధిలో ఉన్నందున పిటిషన్ దాఖలు చేసి కోర్టును ఆశ్రయించాలని సూచించారు. అయితే, సీజేఐ నిర్ణయాన్ని గౌరవిస్తూనే అక్టోబర్ 12న సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ సూత్రాలను కాపాడటమే ఈ ఉద్యమ లక్ష్యమని తెలిపారు.ఈ మార్చ్ కేవలం ఒక ఆందోళన మాత్రమే కాదని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఇది ఒక ఉద్యమంగా మారిందని తెలిపారు. దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అందరికీ పిలుపునిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. తమ ప్రతినిధి బృందాన్ని



కలవకూడదని సీజేఐ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపక్షం గౌరవిస్తుందని అన్నారు. కానీ, సుప్రీంకోర్టుకు మార్చ్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.భేటీకి సీజేఐ నిరాకరణసీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఆందోళన మొదలుపెట్టిన విపక్షాలు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలవాలని నిర్ణయించాయి. ఈ మేరకు సమయం కోరుతూ ఆయనకు పార్లమెంటు ఉభయసభల ప్రతిపక్ష నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే లేఖలు రాశారు. ఓట్‌చోరీ, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా, ఎస్ఐఆర్ నిలిపివేత, భవిష్యత్ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరపాలని కోరుతూ సీజేఐకి వినతిపత్రం ఇవ్వాలని భావించారు. అయితే సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వారిని కలిసేందుకు తిరస్కరించారు. ఈ మేరకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ తరహా అంశాలు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ప్రతిపక్ష నేతలను తాను కలవ లేనని సీజేఐ పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతిపక్ష నేతలు కలిసినా పాలనాపరంగా తాను ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేనని సీజేఐ పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఎస్ఐఆర్‌పై రాహుల్, ఖర్గేలు తమ వాదన వినిపించాల నుకుంటే ఓ పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. సోమవారం పిటిషన్ దాఖలు చేసినా, అన్నింటిని కలిపి మంగళవారం విచారణ చేపట్టే అవకాశం ఉందని సీజేఐ పేర్కొన్నట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే పౌరులందరికీ సుప్రీంకోర్టు 24గంటలూ అందుబాటులో ఉంటుందని సీజేఐ స్పష్టం చేసినట్లు పేర్కొన్నాయి.సీజేఐ నిర్ణయం నేపథ్యంలో విపక్షాలు తమ వ్యూహాన్ని మార్చుకున్నాయి. మధ్యాహ్నం చలో ఢిల్లీ-మార్చ్ ఫర్ డెమొక్రసీ పేరుతో సుప్రీంకోర్టు వరకు ప్రదర్శన నిర్వహించనున్నాయి. ఈ మేరకు ఎక్స్ ద్వారా రాహుల్‌గాంధీ ప్రకటించారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ ప్రదర్శనలో పాల్గొనాలని యువత, పౌర సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలను ఆయన కోరారు. శనివారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతపై పోలీసులు, బీజేపీ గూండాలు దాడిచేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌లు దేశం గొంతునొక్కలేరన్నారు. దేశప్రజల తరఫున సుప్రీంకోర్టు వరకు తలపెట్టిన ఈ మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఎలాంటి భయం అక్కర్లేదని అభయం ఇచ్చారు.

# సుప్రీంకోర్టుకు ఇండీ కూటమి నేతల భారీ ర్యాలీ- పిటిషన్ దాఖలు చేసిన రాహుల్‌గాంధీ

**న్యూ ఢిల్లీ :** సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ విపక్ష ఇండియా కూటమి ఢిల్లీలో చేపట్టిన 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమొక్రసీ' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర అగ్రనేతల నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్ నుంచి సుప్రీంకోర్టు వైపు సాగిన ఈ నిరసన ప్రదర్శనను భగవాన్ దాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కాంగ్రెస్ నేత కన్హయ్య కుమార్ ఏకంగా బారికేడ్ల పైకెక్కి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు కుమ్మక్కై యువతను అణచివేస్తున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులు, మహిళలపై ఉద్దేశపూర్వకంగానే





దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు, సీజేఐ సూచన మేరకు రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అధికారికంగా నమోదైంది. విపక్ష నేతలను నేరుగా కలిసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ వ్యవహారం ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, అధికారికంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. అంతకుముందు కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన నేతలు బస్సుల్లో కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్? బయలుదేరారు. విపక్షాల నిరసనల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ర్యాలీ సాగే మార్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బారాఖంబా జంక్షన్ నుంచి మండి హౌస్ వరకు భద్రతా బలగాలను భారీగా మోహరించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. దేశమంతా రోడ్లపైకి వచ్చింది. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఇక్కడకు చేరుకున్నారు. మా అందరి డిమాండ్ ఒక్కటే సుప్రీంకోర్టు మా వాదనను వినాలి. జజుజ చేసిన పని చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం. ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సిందే. మేము బయటపెట్టిన 'ఓట్ల చోరీ'కి సంబంధించిన ఆధారాలు, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మనం ఈ ప్రభుత్వం తనను తాను రక్షించుకోవడానికి పోలీసులను ముందుంచుతోంది." అని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు.ఢిల్లీలోని ఆరు కీలక మెట్రో స్టేషన్ల మూసివేత

## హర్మూజ్ జలసంధిలో మళ్లి ఉద్రిక్తతలు.. గ్యాస్ ట్యాంకర్‌పై దాడి..!

**న్యూ ఢిల్లీ :** ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న ఒక ఎల్‌పీజీ ట్యాంకర్ పై గుర్తుతెలియని వస్తువులతో దాడి జరిగింది. ఈ ఘటనలో ట్యాంకర్‌ను కొన్ని శిథిలాలు తాకినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది.ఈ సంఘటనకు సంబంధించి ట్యాంకర్ మాస్టర్ ( నుంచి సమాచారం కొంత ఆలస్యంగా అందింది.అయితే ఈ దాడిలో సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని జరగలేదని పర్యావరణానికి కూడా



ఎటువంటి నష్టం వాటిల్లలేదని యూకేఎంటీవో స్పష్టంచేసింది. ప్రస్తుతం ఆ ట్యాంకర్ సురక్షితంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తదుపరి పోర్టుకు చేరుకుంటోందని అధికారులు తెలిపారు. అదేరోజున మరో ట్యాంకర్‌పై కూడా ఇటువంటి దాడి జరిగినట్లు యూకేఎంటీవో పేర్కొన్నది. ఆ ఘటనలో ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.యితే ఆ నౌకకు ఎటువంటి తీవ్రనష్టం జరగలేదని, అది తన ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. వరుస దాడుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని యూకేఎంటీవో సూచించింది. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరింది.

## తీవ్ర రూపం దాల్చిన పంజాబ్ ఎల్‌పీయూ విద్యార్థుల నిరసనలు

**పంజాబ్:**పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. ఆ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఆపై ఆమె ఆత్మహత్య చేసుకుందన్న వదంతులు వ్యాపించగా.. విద్యార్థులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో భాగంగా ఆదివారం ఉదయం క్యాంపస్‌లో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన మిగ్-23యూఎమ్‌పైకి ఓ విద్యార్థి ఎక్కారు. మరో పదిమంది విద్యార్థులు మిలిటరీ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలియజేశారు.క్యాంపస్‌లో నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. కొందరు కిటికీలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. అక్కడక్కడ యూనివర్సిటీ భవనాలకు నిప్పంటించారు. అలాగే వారు సమీపంలో ఉన్న జలంధర్-ఫగ్వారా నేషనల్ హైవేను దిగ్బంధించి రాకపోకలకు అంతరాయం కలిగించారు.వ్ఫెషనల్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని శనివారం రాత్రి సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. దీంతో విద్యార్థులు నిరసనకు దిగారు. సెప్టెంబర్ 24న యూనివర్సిటీ హాస్టల్లో ఉన్న ఓ యువతిపై కొందరు దారుణానికి ఒడిగట్టారని వారు ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై పోలీసులు ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే యూనివర్సిటీ యాజమాన్యం మాత్రం వదంతులను

## 'మార్చ్ ఫర్ డెమోక్రసీ, మార్చ్ ఫర్ జస్టిస్'- చలో ఢిల్లీకి రాహుల్ గాంధీ పిలుపు

**ఢిల్లీ:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసనలకు ఇం డియా కూటమి సిద్ధమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం పనితీరుకు వ్యతిరేకంగా సోమవారం మధ్యాహ్నం కన్నాట్ ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు సాగే 'చలో ఢిల్లీ' నిరసన యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 'ప్రజాస్వామ్యం కోసం యాత్ర. న్యాయం కోసం యాత్ర. చలో ఢిల్లీ' అని రాహుల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.ప్రజలు తమంతట తామే రోడ్లపైకి వస్తున్నారు : కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఎన్నికల అక్రమాల ఆరోపణలపై వినతిపత్రం సమర్పించేందుకు తనను కలవాలన్న ఇండియా కూటమి నిర్ణయాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించడంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ స్పందించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ ఉద్యమంలో చేరుతున్నారని పేర్కొన్నారు. తాము నిరసన చేపట్టాలని ముందుగానే నిర్ణయించామని అన్నారు. పార్టీ ఇచ్చే ఎలాంటి



ఆదేశాలనైనా ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటిస్తారని తెలిపారు. అయితే ప్రజలు తమంతట తామే రోడ్లపైకి వస్తున్నారని, దేశవ్యాప్తంగా ప్రతి చోటా ఇదొక స్వచ్ఛంద ఉద్యమంగా మారుతోందని వెల్లడించారు.'ఢిల్లీ పోలీసులు సుప్రీం తీర్పును విస్మరిస్తున్నారు'ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు చేపట్టబోయే మార్చ్‌పై కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథుర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. "మేము ఒక రాజకీయ పార్టీగానో, వ్యక్తులుగానో, పురుషులుగానో, మహిళలుగానో లేదా ఏ రాష్ట్రం, కులం, మతం, వర్గానికి చెందినవారిగానో కాకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని విశ్వసించే పౌరులుగా సుప్రీంకోర్టు వరకు పాదయాత్ర చేస్తాం. రాహుల్ గాంధీ, ఇండియా బ్లాక్ నాయకులు, ప్రజలు ఈ మార్చ్‌లో పాల్గొంటారు. ఢిల్లీ మునుపెన్నడూ చూడని స్థాయిలో ఈ నిరసన జరుగుతుంది. హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని పోలీసులు సుప్రీంకోర్టు తీర్పును విస్మరిస్తున్నారు. మెట్రో స్టేషన్లను మూసివేస్తున్నారు. రోడ్డు మార్గాలను బ్లాక్ చేస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా భారీ సంఖ్యలో పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించడం ద్వారా నిరసనలకు వచ్చే ప్రజలను ఆపడానికి ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ మేము (ఇండియా కూటమి) వెనకడుగు వేయం. " అని జేబీ మాథుర్ పేర్కొన్నారు.అందుకే ఫారం- 6ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. కొత్త ఓటర్ల పేర్లను తొలగించడానికి ఎస్ఐఆర్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. తాము ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పోరాడతామని స్పష్టం చేశారు

# సంపాదకీయం

# జజ్జనకరి 'జెన్ జీ' రే!

## టెకీలకు షాక్.. ట్రంప్ ఎన్నికల 'ట్రిక్'



అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారని, హెచ్1బీ వీసా నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారని తదితర ఆరోపణలతో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ సహా మొత్తం ఎనిమిది ఐటి దిగ్గజాలపై అమెరికా ప్రభుత్వం వేటువేసింది. గ్రీన్ కార్డు మంజూరు ప్రక్రియలో అత్యంత కీలకమైన పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్) నుంచి ఈ సంస్థలను సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమలు లోకి వస్తుందని ప్రకటించింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులను స్వీకరించబోమని, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రాసెసింగ్ కూడా నిలిపివేస్తున్నామని స్పష్టంచేసింది. దీనివల్ల అమెరికాకు చేకూరే ప్రయోజనం కన్నా నష్టమే ఎక్కువవుతుంది. 'మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా' (మాగా) నినాదాన్ని ట్రంప్ పదేపదే వల్లిస్తుంటారు.అమెరికన్లలో ఇతర దేశాల నిపుణులపై ద్వేషం పెరిగేలా రెచ్చగొడుతుంటారు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలు రానున్న ఎన్నికల్లో ఓట్ల బ్యాంకును కొల్లగొట్టడానికే తప్ప మరి దేనికీ కాదు. అమెరికాకు వచ్చే వీసాదారులను 'వెట్టి చాకిరీ చేసే సేవకులుగా' అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నిందించడం అమెరికా గత చరిత్రను విస్మరించడమే అవుతుంది. అనేక తరాల వలసదారుల తమ శ్రమను పండించి, వ్యాపార నైపుణ్యాన్ని ప్రదర్శించి, నూతన ఆవిష్కరణలద్వారా అమెరికా అభివృద్ధికి, సంపద పెరగడానికి ఎంతో దోహదం చేశారు. గతంలో భారతీయులు మారిషస్, ఫిజీ, కరేబియన్ దీవులు, దక్షిణాఫ్రికా వంటి విదేశాల్లో ఒప్పంద కార్మికులుగా, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. నేడు నైపుణ్యం కలిగిన భారతీయ నిపుణులు అమెరికాలో పనిచేయడం వల్ల భారతీయులకు మాత్రమే కాకుండా, అమెరికా కంపెనీలు, అక్కడి ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలుగుతుంది. ఇరు దేశాలకు లాభం చేకూర్చే ఈ రంగంలో అమెరికా తీసుకున్న కొన్ని చర్యలు తమ ఉమ్మడి లక్ష్యాలకు అనుకూలంగా లేవని భారత్ స్పష్టం చేసిందిభారతీయ ఐటి నిపుణులపై తీసుకునే చర్యలు ఇరుదేశాల సంబంధాలు, ఆర్థిక ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరించింది. ఏదేమైనా అమెరికా ఐటి దిగ్గజాలపై వేటువేయడం సర్వత్రా ప్రతికూలత కనిపిస్తోంది. అయినా అమెరికా తన విధానం మార్చుకున్నట్టు లేదు. 2009 నుంచి ఈ ఎనిమిది కంపెనీలు దాదాపు 30లక్షల మంది విదేశీ వర్కర్ల కోసం రెక్వెస్ట్‌లు పెట్టాయని, 2.30 లక్షలకు పైగా హెచ్1 బీ వీసాలు, లక్షకు పైగా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్లు పొందాయని లేబర్ సెక్రటరీ తెలిపారు. వీరి నియామకాల వల్ల లక్షలాది మంది స్థానిక అమెరికన్లు ఉద్యోగాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు అమెరికాలో గ్రీన్ కార్డ్ ఆశిస్తున్న వేలాది మంది భారతీయ టెక్ ప్రొఫెషనల్స్ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందిఎంప్లాయర్ స్పాన్సర్డ్ గ్రీన్‌కార్డ్ ప్రాసెస్‌లో 'పర్మ్' తొలిమెట్టు. ఇప్పుడు దానిపైనే నిషేధం పడడంతో భారత దిగ్గజ కంపెనీల్లో పనిచేస్తూ అమెరికాలో స్థిరపడాలనుకునే నిపుణులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. వేగవంతమైన లేబర్ సర్టిఫికేషన్ కోసం 2005లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జిడబ్లు బుష్ యంత్రాంగం పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ (పర్మ్) ప్రక్రియను అమలు లోకి తెచ్చింది. దీని ద్వారా అమెరికా సంస్థలు విదేశీ ఉద్యోగులకు గ్రీన్ కార్డ్ కోసం స్పాన్సర్ చేయవచ్చు. అయితే ఏదైనా ఒక ఉద్యోగానికి అర్హులైన అమెరికన్లు అందుబాటులో లేరని, విదేశీ కార్మికులను నియమించుకోవడం వల్ల స్థానిక ఉద్యోగుల వేతనాలపై ప్రతికూల ప్రభావం పడదని అమెరికా కార్మిక శాఖ ధ్రువీకరించాల్సి ఉంటుంది. హెచ్1 బీ అనేది తాత్కాలిక పని వీసా. సాధారణంగా గరిష్టంగా 6ఏళ్ల వరకు అమెరికాలో ఉండేందుకు అవకాశం కల్పిస్తుంది.అమెరికాలో హెచ్1 బీ వీసాలపై ఉంటూ శాశ్వత నివాస హోదా (గ్రీన్ కార్డు) కోసం కంపెనీల స్పాన్సర్ షిప్‌లపై ఆధారపడి వేలాది మంది భారతీయ ఐటి నిపుణులకు ఇది భారీ ఎదురు దెబ్బ. ఈ సస్పెన్షన్ వల్ల ప్రస్తుతం హెచ్1 బీ వీసా రద్దు కాకపోవచ్చు. కానీ వారు గ్రీన్ కార్డు దిశగా ముందడుగు వేసే మార్గానికి ఆటంకం ఏర్పడుతుంది. శాశ్వత నివాస అవకాశాలు లేకపోతే విదేశీ ప్రతిభావంతులను నియమించుకోవడం కంపెనీలకు కష్టతరమవుతుంది. తత్ఫలితంగా సుదీర్ఘకాలంపాటు భారతీయులు తాత్కాలిక వీసాల పైనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విదేశీయులకు వీసాల వల్ల అమెరికన్లకు అన్యాయం జరుగుతోందని, స్థానికుల ఉద్యోగాలు దెబ్బతింటున్నాయన్న వాదనతో ట్రంప్ యంత్రాంగం కఠిన నిర్ణయాలు తీసుకుంది.స్థానిక అర్హులైన నిపుణులు దొరకలేదంటూ 2025లో మైక్రోసాఫ్ట్ 6000 మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించిందని, అదే సమయంలో ఆ సంస్థ 6000 కంటే ఎక్కువ హెచ్1 బీ వీసా అనుమతులు పొందిందని, 3682 పర్మ్ దరఖాస్తులు చేసిందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మండిపడడం గమనార్హం. అందులో దాదాపు 1000 పోస్టులు గతంలో తొలగించిన అమెరికన్ ఉద్యోగుల పొజిషన్లేనని ధ్వజమెత్తారు. ఉద్యోగ ప్రకటనలను పరిమితంగా ఇచ్చి, స్థానికులు దొరకలేదనే నెపంతో విదేశీయులను నియమించుకుంటున్నారని ఆరోపించారు. యేల్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, కాల్టెక్ సహా మొత్తం 9 ప్రధాన విశ్వవిద్యాలయాలు రీసెర్చి స్కాలర్ల కోసం జే1 వీసా ప్రోగ్రామ్‌ను ఉపయోగించుకుంటున్న తీరుపై కూడా ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ దర్యాప్తునకు ఆదేశించారు. ఈ విశ్వవిద్యాలయాలు జె 1 వీసాలను మరీ ఎక్కువగా వాడుకుంటున్నాయని, అమెరికా గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకుల వేతనాలకు గండి కొట్టేందుకు వాటిని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు.

## ఆర్థిక శాస్త్రంలో హాల్, వుడ్‌ఫోర్డ్‌కు నోబెల్




ఆర్థిక శాస్త్రంలో 2026 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని అమెరికాకు చెందిన రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్ అందుకోనున్నారు. స్థూల ఆర్థిక స్థిరీకరణకు సూక్ష్మ ఆర్థిక పునాదులపై చేసిన పరిశోధనలకు గుర్తింపుగా రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. వైద్య విభాగంతో ప్రారంభమైన ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఆర్థిక శాస్త్ర అవార్డుతో ముగిశాయి.



'ఈగను చంపడానికి సుత్తిని ఉపయోగించాలా' ఢిల్లీలో శనివారంనాడు కాక్రోచ్ జనతా పార్టీ జంతర్ మంతర్ దగ్గర జరప తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల మీద సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్య ఇది. కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలో పాల్గొనేందుకు వచ్చేవాళ్ళను ఆపడానికి ఢిల్లీ నగరంలో ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు చూస్తే ఈ దేశ ప్రజల మీద నరేంద్ర మోడీ ప్రభుత్వం యుద్ధం ప్రకటించినట్టుందని సిజెపి కన్వీనర్ అభిజిత్ దీప్కే వ్యాఖ్యానించారు. 'నా జీవితంలో ఢిల్లీని ఇలా చూడలేదు. ఎమర్జెన్సీ కాలంలో కూడా ఇటువంటి పరిస్థితి లేదు' అని ఢిల్లీకే చెందిన సీనియర్ పాత్రికేయురాలు తవ్లీన్ సింగ్ శనివారం ఒక జాతీయ చానల్లో మాట్లాడుతూ అన్నారు. 57 మెట్రో స్టేషన్లను మూసివేసారు. నిజాముద్దీన్ రైల్వేస్టేషన్, న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే పలు రైళ్ళను రద్దు చేసారు. ఢిల్లీ నగరమంతటా 35వేల మంది పోలీసులను మోహరించారు. దేశ రాజధానిలోని పలుప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. 'ఎందుకు ఇంత హడావుడి చేస్తున్నారు, కొద్దిమంది చేసే నిరసనలను నిరోధించడానికి ప్రజలందరినీ ఇబ్బంది పెట్టాలా? ఈగను చంపడానికి సుత్తి ఉపయోగించాలా?' అంటూ సుప్రీంకోర్టు ఈసడించింది.ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు.. ముఖ్యంగా ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతున్నాయి. కొద్దిమాసాల క్రితం ఆయన నిరుద్యోగ యువతను కాక్రోచ్‌లతో పోల్చినందుకే వ్యంగ్య స్పందనగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ నేడు కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా తయారైంది. యువతకు సంబంధించిన విద్య, ఉపాధి అంశాలకు మాత్రమే పరిమితం కాకుండా దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతున్న మౌలిక అంశాల మీద కూడా దృష్టి సారించి కేంద్రాన్ని ముప్పుతిప్పలు పెట్టే బలమైన శక్తిగా మారుతోంది. ఈ వీధి పోరాటాలు రాజ్యాంగ పదవుల్లో ఉన్నవాళ్ళను ఏం చేస్తాయి? ఇలాంటి వాళ్లను ఎంతమందిని చూడలేదు? వీళ్ళు కూడా హార్దిక్ పటేల్, కన్హయ్య కుమార్‌ల వలె తెరమరుగు అయిపోతారంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నవాళ్ళు లేకపోలేదు. ఇప్పుడు అదే సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల బెంచి ఆందోళనకారులను ఈగలతో పోల్చుతూ వ్యాఖ్యానించడం మళ్ళీ ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి. ఇంకో ఈగల జనతా పార్టీ పుట్టుకొచ్చి కాక్రోచ్‌లకు సంఘీభావంగా నిలబడితే ఢిల్లీ నగరాన్ని మరింత దిగ్బంధం చెయ్యడానికి, తమ కుర్చీలు కాపాడుకోడానికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఇంకెన్ని అవస్థలు పడాలోసరే, ఆ విషయం ప్రస్తుతం అలా ఉంచితే, కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, ఆయన అరెస్ట్, వివాదాస్పద సర్ కార్యక్రమం రద్దు, ఎన్నికల కమిషన్‌లో చీఫ్ కమిషనర్ మీద చట్టపరమైన చర్యలు లేకుండా చేస్తూ జరిగిన 2023నాటి సవరణల రద్దు కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ సాగిస్తున్న ఆందోళనలో భాగంగా శనివారం జంతర్ మంతర్ వద్ద నిరసనకు ఇచ్చిన పిలుపును భగ్నం చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇంత పట్టుదలకుపోతోంది? సర్ కార్యక్రమంలో భాగంగా 13కోట్ల మంది ఓటు హక్కును తొలగిస్తే వాళ్ళంతా ఎవరో దేశానికి వివరించడానికి ఆ పని చేసిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎందుకు ముందుకు రావడం లేదు? ప్రసిద్ధ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయ్ సమాచార హక్కు చట్టం కింద పలుమార్లు అడిగినా తమ వద్ద వివరాలు లేవని సాక్షాత్తు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమాధానం చెప్పడం ఏమిటి? ఎన్నికల కమిషన్ చీఫ్ కమిషనర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయంలో దేశప్రజల సందేహాలు నివృత్తి చేసే పని వదిలేసి పార్లమెంట్ సభ్యుడు రవిశంకర్ ప్రసాద్, బిజెపి మరో నాయకుడు సంబిత్ పాత్ర చేత కాకిలెక్కలు చెప్పించి 'కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఎలక్షన్ కమిషనర్లను రక్షించే పని చెయ్యలేదా? వాళ్ళు చేసిన సహాయానికి బదులు పెద్దపెద్ద పదవులు కట్టబెట్టలేదా?' అంటూ యథావిధిగా ఎదురుదాడి చేసి, పత్రికాగోష్టులనుండి చేతులు దులుపుకుని వెళ్ళిపోవడం హాస్యాస్పదంగా లేదా?కొందరు బిజెపి నాయకులు మరికొంత ముందుకుపోయి ప్రజాస్వామ్యానికి, అరాచకత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధంగా ప్రస్తుత పరిస్థితిని అభివర్ణిస్తూ ప్రజాస్వామ్యహక్కు అయిన ఓటును రక్షించుకోడానికి జెన్ జీ చేస్తున్న పోరాటంపై అరాచకం అనే ముద్ర వేసే విఫలప్రయత్నంలో పడ్డారు. 'చట్టాలు చెయ్యడం అయినా, మార్చడం అయినా పార్లమెంటులో జరగాలి, వీధుల్లో కాదు' అని టివి డిబేట్లలో సుద్దులు చెప్తున్నారు ఇంకొందరు బిజెపి నాయకులు. ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం, జ్ఞానేశ్ కుమార్ ఇరువురి నిర్లక్ష్య ధోరణిపట్ల ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలలోనే అభ్యంతరాలు ఉన్నట్టు లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ వ్యాఖ్యలు ఒకవైపు నిరూపిస్తుంటే జ్ఞానేశ్ కుమార్ సుగుణాలను ప్రస్తుతిస్తూ ట్వీట్లు పెడుతున్న మరో ఎన్‌డిఎ భాగస్వామి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి చూసి జెన్ జీ ముక్కున వేలేసుకుంటున్నది. పైగా ఈ వ్యవహారంవల్ల ఆందోళన చెందుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మనోధైర్యం కలిగించేందుకు ఆయనకంటే సీనియర్ రాజకీయ నాయకుడైన బాబు హుటాహుటిన ఢిల్లీ వెళ్లి గంటన్నరసేపు ప్రధానమంత్రి నివాసంలో గడిపినట్టు వందిమాగధ తెలుగు మీడియా ప్రతినిధులు శుక్రవారం రోజంతా ఊదరగొట్టడం ఇంకో చిత్రం.ఇంతకూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎందుకు కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన చూసి భయపడుతున్నది? ముంబైలో ఇదే బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎక్కడన్నా హింస జరిగిందా? ఢిల్లీలో జరుగుతుందని ఎందుకు భయపడ్డట్టు? ఇక్కడ కాక్రోచ్ జనతా పార్టీ జంతర్ మంతర్ తొలి ఆందోళననాటి ఘటనలను గుర్తుచేసుకోవాలి. జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు పిలుపు ఇచ్చిన అభిజిత్ దీప్కే విదేశాల నుండి వస్తుంటే ఢిల్లీ విమానాశ్రయంలో ఆయన విమానం దిగీ దిగకముందే సాదరంగా ఎదురేగి నిరసన ప్రదర్శనకు అనుమతి ఇస్తున్న పత్రాన్ని పోలీసులే అందించారు. కొద్ది మాసాల కాలంలోనే అభిజిత్ దీప్కే విచ్ఛిన్నకారుడు అయిపోయాడా? శనివారం ఉదయం అదే అభిజిత్ దీప్కేని ఆయన సహచరులు అశుతోష్ రాంకా, శౌరభ్ దాస్‌లను విమానంలోనే ఎందుకు అరెస్ట్ చేసినట్టు?అసలు, కాక్రోచ్ జనతా పార్టీ కో కన్వీనర్ సౌరభ్ దాస్ శుక్రవారం అన్నట్టు నీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి నిన్నే అనుమతి కోరడం ఏమిటి? ఆయన ఇంకో మాట కూడా అన్నారు.. 'ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడానికి ఎవరి అనుమతీ అవసరం లేదు, సంబంధిత అధికార యంత్రాంగానికి అవసరమయిన జాగ్రత్త చర్యలు తీసుకోడానికి సమాచారం మాత్రమే ఇస్తాం' అని. సౌరభ్ దాస్ చెప్పినట్టు నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కు సాధించుకోడానికి ఇంకో పోరాటం చెయ్యాలేమో ఈ దేశ ప్రజలు. సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను దేశయువత డిమాండ్‌కు తలవొగ్గి రాజీనామా చేయించిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఒక అధికారిని వదులుకోడానికి ఎందుకు ఇంత వెనకాడుతున్నది? రాజీనామాల వల్ల ప్రయోజనం ఏముంది, జ్ఞానేశ్ కుమార్ చేత కూడా రాజీనామా చేయించి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది అని పెదవి విరుస్తున్న మేధావులు కూడా ఉన్నారు. అయితే ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించినంత సులభం కాదు, జ్ఞానేశ్ కుమార్‌తో చేయించడం అన్న విషయం మోడీ ప్రభుత్వం తన చర్యలతో స్పష్టం చేస్తున్నది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా అనే తీగ లాగితే డొంకంతా కదులుతుంది. ఇప్పటికే జ్ఞానేశ్ కుమార్‌కు, బిజెపిలోనీ పెద్దలకు మధ్య ఉన్న అవినాభావ సంబంధం మీద బోలెడు వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పదవీవిరమణ చేసిన న్యాయమూర్తులు, సివిల్ సర్వీసు అధికారులతో జ్ఞానేశ్ కుమార్‌కు మద్దతుగా ప్రకటనలు ఇప్పించే పనిలో పడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం చుట్టూ ఏర్పాటుచేసిన అదనపు భద్రత గతంలో ఎన్నడూ లేదు. ప్రజలకు.. పోనీ వారి ప్రతినిధులు అయిన రాజకీయ పక్షాలకు అందుబాటులో ఉండాల్సిన ఎన్నికల కమిషన్ కార్యాలయం 300 మంది పార్లమెంట్ సభ్యులు కలవడానికి వెళితే కూడా అత్యంత దూరంలో నిలిపివేసి నిర్బంధంలోకి తీసుకున్నారు.ఇప్పుడు శనివారంనాటి జంతర్ మంతర్ నిరసన కార్యక్రమం ఆపగలిగామని సంతోషపడిపోతే ప్రయోజనం లేదు. అభిజిత్ దీప్కేను జైలులో పెడితే అజింకే షిండే ముందు నడుస్తాడు. ఇది ప్రజాస్వామ్యం. కేంద్ర ప్రభుత్వం ఈ దేశ యువత కోర్కెను మన్నించక తప్పదు. అది రేపా, మరునాడా అనేది తేలాల్సి ఉందంతే. జ్ఞానేశ్ కుమార్ మీద చర్యలు, 13 కోట్ల ఓట్ల గల్లంతు వ్యవహారంలో స్పష్టత, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రక్షాళనతోబాటు ఇవిఎంలతో ఎన్నికలు జరిపించే ప్రక్రియకు స్వస్తి చెప్పి ఇతర అనేక అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా పేపర్ బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరిపిస్తే తప్ప భారతదేశంలో ప్రజాస్వామ్యం బ్రతకదు. జెన్ జీ దీని కోసం ఉద్యమం కొనసాగించాలి. శాంతియుతంగా గాంధేయ పద్ధతుల్లో నిరసన తెలపడం అరాచకం కాదు 'సర్'. చట్టాలు పార్లమెంటులోనే చేస్తారు, నిజమే. కానీ, చట్టసభలు తమ బాధ్యతను నిర్వర్తించకపోతే ప్రజలు వీధులకు ఎక్కి గుర్తుచేస్తారు 'సర్'.

## నీటి నిల్వలు, విద్యుత్ ఒప్పందాలపై సర్కార్ నిర్లక్ష్యం

### ఎల్‌నినో ప్రభావం ముందే తెలిసినా ముందస్తు చర్యలేవీ?

### మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 12:** రాష్ట్రంలో నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందుగానే తెలిసినా ప్రభుత్వం అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టుల ద్వారా నీటిని ముందుగానే ఎత్తిపోసి నిల్వ చేసివుంటే ప్రస్తుతం కరువు పరిస్థితులు తలెత్తేవి కావని అభిప్రాయపడ్డారు. విద్యుత్ అవసరాల విషయంలోనూ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించలేదని మండిపడ్డారు. హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినప్పటికీ ఇతర రాష్ట్రాలు ముందుగానే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యుత్ ఒప్పందాలు చేసుకోకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలను కూడా ముందుగానే సమకూర్చుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ ప్రణాళికా లోపం కారణంగానే రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతులకు నిరంతర విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు.

**సింగూరు ప్రాజెక్టుపై నిర్లక్ష్యమెందుకు?**

సింగూరు ప్రాజెక్టు నిర్వహణ, నీటి నిల్వల అంశాన్ని ప్రస్తావిస్తూ హరీశ్‌రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టు మరమ్మతులు చేపడతామని చెప్పి సుమారు 29 టీఎంసీల నీటిని ఖాళీ చేశారని, అయితే మరమ్మతులు పూర్తి చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 3 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉందని పేర్కొన్నారు. ఇంత తక్కువ నీటి నిల్వలు ఉన్న సమయంలో హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజలకు తాగునీటిని ఎలా అందిస్తారని ప్రశ్నించారు.సింగూరు ప్రాజెక్టు అనేక ప్రాంతాల ప్రజల తాగునీటి అవసరాలకు కీలకమైనదని, అలాంటి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని హరీశ్‌రావు అన్నారు. నీటి నిల్వలు తగ్గుతున్న పరిస్థితుల్లో భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**ప్రజల తాగునీటి అవసరాల కంటే కంపెనీలకే ప్రాధాన్యమా?**

ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ బీరు తయారీ పరిశ్రమలకు నీటిని సరఫరా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల తాగునీటి అవసరాల కంటే పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రాకుండా చూడాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని, అయితే సాధారణ ప్రజల తాగునీటి సమస్యలపై మాత్రం స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు.

మంగళవారం,
అక్టోబర్ 13, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# శ్రీశైలంలో శరన్నవరాత్రి వేడుకలు అమ్మవారి దివ్య స్వరూపాల విశిష్టత ఇదే!





: దేశవ్యాప్తంగా దేవి నవరాత్రుల సంబరాలు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో శరన్నవరాత్రి వేడుకలు అంబరాన్నంటుకున్నాయి. దుర్గాదేవి నవరాత్రుల్లో రెండో రోజు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా అనుగ్రహించనున్నారు. ఈ రెండు దివ్య స్వరూపాల పురాణ ప్రాశస్త్యం, పూజా సంప్రదాయాలు, పఠించాల్సిన శ్లోకాల గురించి తెలుసుకుందాం.

### బెజవాడలో అలా! శ్రీశైలంలో ఇలా!

శక్తి ఆరాధనకు ప్రధానమైన ఆశ్వయుజ మాసంలో శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. నవరాత్రులలో రెండో రోజు ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనుండగా, ప్రముఖ శక్తి పీఠం శ్రీశైలంలో భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా గాయత్రీదేవి అలంకారం విశిష్టత, బ్రహ్మచారిణి స్వరూపం విశిష్టత గురించి తెలుసుకుందాం.

### గాయత్రీదేవి అలంకారం విశిష్టత

శరన్నవరాత్రుల్లో రెండో రోజు అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో పూజిస్తారు. ఈ అలం వెనుక ఉన్న విశిష్టత ఏమిటో చూద్దాం.

### సకల మంత్రాలకు మూలం

వేదమాత గాయత్రీ దేవి సకల వేద స్వరూపిణి! అన్ని మంత్రాలకు మూలశక్తి. ఈ రూపంలో అమ్మను ఆరాధిస్తే అనంతమైన మంత్ర శక్తి, బ్రహ్మజ్ఞానం సిద్ధిస్తాయని విశ్వాసం.

### పంచముఖ దర్శనం

సకల మంత్రాలకు మూలమైన శక్తిగా, వేదమాతగా అలరారుతున్న శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది. సకల దేవత మంత్రాలకు గాయత్రీ మంత్రంతో అనుబంధం ఉంటుంది. అందుకే సమస్త దేవతా మంత్రాలకు చివర గాయత్రీ చేర్చి, రుద్ర గాయత్రీ, విష్ణు గాయత్రీ, లక్ష్మీ గాయత్రీ, వినాయక గఅని గాయత్రీ మంత్రంతో కలిపి చెప్తారు.

### జ్ఞానం, ఐశ్వర్యప్రాప్తి

సకల దేవతలు నివేదించే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షించిన తర్వాతే దేవతలకు నివేదిస్తారు. జ్ఞాన ప్రదాయిని అయిన గాయత్రీ మాతను పూజిస్తే జ్ఞానం, ఐశ్వర్యం లభిస్తాయి.

### ఏ రంగు వస్త్రం? ఏ పూలు? ఏ నైవేద్యం

ఈ రోజు అమ్మవారిని నారింజ రంగు వస్త్రంతో అలంకరించాలి. కనకాంబరాలతో అమ్మను పూజించాలి. వేదమాత శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రసాదంగా కొబ్బరి అన్నం నివేదించాలి. ఈ శ్లోకం పఠించాలి"ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః" అని ఆ తల్లిని ప్రార్థిస్తే సమస్త కోరికలు ఈడేరుతాయి. దర్శన ఫలంశరన్నవరాత్రులలో రెండో రోజు జగన్మాతను వేదమాత శ్రీ గాయత్రీదేవి అలంకారంలో దర్శించుకుని గాయత్రీ మంత్రం జపించడం వలన మనసు ప్రశాంతంగా మారి సకల పాపాలు నశిస్తాయని విశ్వాసం.

### బ్రహ్మచారిణిగా భ్రమరాంబిక

ప్రముఖ శక్తి పీఠం శ్రీశైలంలో కూడా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నవరాత్రులలో రెండో రోజు భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మచారిణి స్వరూపం విశిష్టత తెలుసుకుందాం. బ్రహ్మచారిణి అంటే?"బ్రహ్మ" అంటే తపస్సు, "చారిణి" అంటే ఆచరించేది అని అర్థం. అందుకే ఈమెను 'తపశ్చారిణి' లేదా 'అపర్ణ' అని కూడా పిలుస్తారు. శాంత స్వరూపంబ్రహ్మచారిణీ దేవి స్వరూపం అత్యంత శాంతమైనది, జ్యోతిర్మయమైనది మరియు మంగళకరమైనది. అందుకు చిహ్నంగా ఈ తల్లి తెల్లని శుభ్రమైన కాంతులీనే శ్వేత ధవళ వస్త్రాలను ధరించి ఉంటుంది. ఈ తల్లికి ప్రత్యేకమైన వాహనం ఉండదు. బ్రహ్మచారిణి స్వరూప పురాణ గాథబ్రహ్మచారిణి స్వరూపంలో దర్శనమిచ్చే ఈ జగన్మాత పూర్వజన్మలో హిమవంతుని కుమార్తె అయిన పార్వతీ దేవి. పరమశివుడిని భర్తగా పొందాలని నారద మహర్షి ఉపదేశంతో ఆమె ఘోరమైన తపస్సును ప్రారంభించింది.

### కఠోర తపస్సు

ఈ తల్లి వెయ్యి సంవత్సరాలు కేవలం పండ్లు, పూలు మాత్రమే ఆహారంగా తీసుకుంది. ఆ తర్వాత కొన్ని వందల సంవత్సరాలు ఆకులు మాత్రమే తిని, చివరికి ఆహారపానీయాలు పూర్తిగా మానివేసి శివుని కోసం వేల సంవత్సరాల పాటు కఠిన దీక్ష చేసింది. అందుకే ఈ తల్లికి అపర్ణ అని పేరు వచ్చింది. ఆమె నిశ్చల భక్తికి, తపస్సుకు ప్రసన్నుడైన ఎఆమెను అర్ధాంగిగా స్వీకరించాడు.

# కజిన్స్ మధ్య "అనుబంధం" పెరగాలా? - ఈ టిప్స్ యూజ్ అవుతాయని సలహా



ఉమ్మడి కుటుంబాల్లో ఉండే ప్రేమలు, ఆప్యాయతలు, పలకరింపులు వేరే లెవల్?. విడిగా ఉండే కుటుంబాలలో ఇవి కనిపించవు. ఇక జాయింట్? ఫ్యామిలీలలో కజిన్స్? మధ్య ఉండే అనుబంధం మరింత ప్రత్యేకం. పెద్దమ్మ-పెదనాన్న, పిన్ని-బాబాయిల పిల్లలతో కలిసి ఆడుకోవడం, ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకోవడం వంటి మూమెంట్స్? ఎప్పటికీ మదిలో అలా నిలిచిపోతాయి. కానీ ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్న ఈ కాలంలో కజిన్స్? మధ్య ప్రేమలు కూడా దూరమవుతున్నాయి. పెళ్లిళ్లు, కెరీర్ దృష్ట్యా ఊళ్లు, రాష్ట్రాలే కాదు.. దేశాలు కూడా దాటేస్తున్నారు. అయితే దీన్ని ఇలానే నిర్లక్ష్యం చేయకుండా.. కజిన్స్‌తో అనుబంధాన్ని పెంచుకునే మార్గాల్ని అన్వేషించాలంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అప్పుడే ఎంత దూరంగా ఉన్నా.. దగ్గరగా ఉన్న భావన కలగడంతో పాటు.. ఒకరినొకరు మిస్సవకుండా జాగ్రత్తపడవచ్చని సలహా ఇస్తున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

ఒక టైం ఉండాలి: ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్? ఫోన్? ఉండటం కామన్? అయ్యింది. అయితే కజిన్స్? మధ్య బాండింగ్?ను పెంచుకోవడానికి ఫోన్స్? సూపర్? ఆప్షన్? అంటున్నారు. ఎందుకంటే ప్రేమగా ఓ నాలుగు మాటలు మాట్లాడుకోవడం, వీడియో కాల్స్‌లో ఒకరినొకరు చూసుకోవడం వంటి పనుల వల్ల ఎంత దూరంగా ఉన్నా దగ్గరగానే ఉన్న భావన కలుగుతుందంటున్నారు. ఈ క్రమంలోనే అందరికీ కుదిరేలా ఒక టైం సెట్? చేసుకోమంటున్నారు. ఇక ఒక్కొక్కరికీ వేర్వేరుగా కాకుండా.. గ్రూప్ కాల్ చేస్తే.. అందరూ ఒకే చోట ఉన్న భావన కలుగుతుందని వివరిస్తున్నారు. ఇక వాట్సప్ గ్రూప్‌లో ఒకరిపై ఒకరు చేసే టీజింగ్, వేసే సెటైర్లు..అవన్నీ సరే సరి. నిజానికి ఇలాంటి విషయాలు చాలా చిన్నగా అనిపించవచ్చు.. కానీ కజిన్స్‌తో మనకున్న అనుబంధాన్ని శాశ్వతం చేస్తాయని, ఎన్నో మధుర జ్ఞాపకాలను అందిస్తాయని చెబుతున్నారు. గెట్-టు-గెదర్: పెళ్లిళ్లు, ఫంక్షన్లు.. వంటి స్పెషల్? అకేషన్స్? అప్పుడు అందరూ ఒక్క చోట చేరితే ఆ సందడే వేరుగా ఉంటుంది. ఇక ఒకే ఊర్లో ఉండే వారైతే.. పండగలప్పుడు కలిసి గోల గోల చేస్తుంటారు. అయితే ఎప్పుడూ ఇలానే కాకుండా కేవలం కజిన్స్ మాత్రమే గెట్-టు-గెదర్ పార్టీ ఏర్పాటు చేసుకునేలా ప్లాన్ చేసుకోమంటున్నారు. ఈ క్రమంలోనే అందరికీ సూట్? అయ్యేలా ఒక ప్లేస్?ను సెలెక్ట్? చేసుకుని, గేమ్స్?, యాక్టివిటీలు, టీజింగ్‌లు, ఆట పట్టించుకోవడాలు వంటి పనులతో చిన్నప్పుడు ఎంత సరదాగా ఉండేవాళ్లో.. ఈ పార్టీనీ అంతే సరదాగా ఎంజాయ్ చేయమంటున్నారు. ఇవన్నీ పాత జ్ఞాపకాల్ని మరోసారి మీ ముందుకు తీసుకొస్తాయని, బాండ్?ను రెట్టింపు చేస్తాయని చెబుతున్నారు. మరోసారి కలుసుకునే వరకు ఈ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కజిన్స్‌తో దగ్గరగా ఉన్న అనుభూతిని పొందచ్చని చెబుతున్నారు

కష్టాల్లోనూ తోడుగా: సుఖాల్లో అందరూ తోడుంటారు.. కానీ కష్టాలొచ్చేసరికి చాలా మంది వ్యక్తిత్వాలు బయటపడతాయి. అయితే సుఖాల్లో ఎలా ఉన్నా, కష్టాల్లో తోడు ఉన్నప్పుడే బాండ్? స్ట్రాంగ్? అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కజిన్స్‌తో బంధం పెంచుకోవడానికి ఇదీ ఓ మార్గమే అని సూచిస్తున్నారు. వారితో ఎప్పుడూ టచ్‌లోనే ఉండడం వల్ల ఇద్దరి మధ్య అనుబంధం పెరుగుతుందని.. ఎలాంటి సమస్యలు వచ్చినా నిస్సంకోచంగా ఒకరితో ఒకరు పంచుకోగలుగుతారంటున్నారు. అలాగే సహాయసహకారాలు అందించుకోగలుగుతారని వివరిస్తున్నారు. ఒకవేళ వారు మీతో నేరుగా చెప్పలేకపోయినా.. మూడో వ్యక్తి ద్వారా వారి సమస్యలు తెలిస్తే వెంటనే స్పందించి వారికి సహాయపడడం, కష్టాల్లో నుంచి గట్టెక్కేలా సలహాలు ఇవ్వడం వంటివి చేయమంటున్నారు. ఇలా ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడే.. ఎంత దూరంగా ఉన్నా ఇద్దరి మధ్య అనుబంధం శాశ్వతమవుతుందని సలహా ఇస్తున్నారు. అలాగే ఆయా ప్రత్యేక సందర్భాల్లో ఎంత బిజీగా ఉన్నా.. రిమైండర్ పెట్టుకొని విష్ చేయడం, గిఫ్ట్?లు ఇచ్చి సర్‌ప్రైజ్ చేయడం, వీలుంటే అందరూ కలిసి బయటికి వెళ్లడం, పార్టీ చేసుకోవడం.. ఇలాంటి యాక్టివిటీస్? అన్ని కజిన్స్ మధ్య అనుబంధాన్ని పెంచేవే అంటున్నారు రిలేషిన్?షిప్? నిపుణులు.

# చదువుతో పాటు ఆధ్యాత్మికత చింతన! - పిల్లలకు ఈ విషయాలు తప్పనిసరి నేర్పాల్సిందే!



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో, ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి లాంటి విషయాలు తెలుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో పేరెంట్స్ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నారు. ముందు మీరు తెలుసుకోండి! : కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం మామూలే! కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి వచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాలు వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారని అంటునా ్నరు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుందని పేర్కొంటున్నారు. తిన్న తర్వాత నడక మంచిదట! - ఎందుకు? - నడవకపోతే ఏం జరుగుతుం ది?కథలు చెప్పాలి : రామాయణం, మహాభారతం, మహాభాగవ తం మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్నచిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, జీవితంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? వివిధ సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలి వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయని సూచిస్తున్నారు. చేసి పించాలి : మనం తెలుసుకోవాలనే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. అయితే, వాటిని పాటించే విషయంలో మాత్రం చాలా మంది పాటించారు. మీరు ఈ తప్పు చేయవద్దని నిపుణులు చెబుతున్నారు. మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, పిల్లలూ వాటిని పాటించేలా చేయాలని పేర్కొంటున్నారుధ్యానం : మెడిటేషన్ ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. కాబట్టి, పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించాలని నిపుణులు చెబుతున్నారు. దీని ద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా, చదువు, జీవితంలో ఉన్నతంగా రాణించగలుగుతారు. చదువుకు ఆటంకం కలగకుండా : పిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మిక చింతనను కూడా అలవరిస్తే చక్కటి పౌరులుగా ఎదుగుతారు. అయితే, ఆధ్యాత్మికతను అలవాటు చేసే క్రమంలో వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు సెలవు రోజుల్లోనే సాధన

# జుట్టుకు నూనె రాస్తున్నారా? - ఈ పొరపాట్లు చేయొద్దంటున్న నిపుణులు!



జుట్టుకు నూనె రాయడం అనేది మన సంప్రదాయ కురుల సంరక్షణలో ఒక ముఖ్యమైన భాగం. ఇది పొడిబారిన జుట్టును మృదువుగా, సిల్కీగా మార్చడమే కాకుండా, తలస్నానం చేసేటప్పుడు వెంట్రుకల మధ్య రాపిడిని తగ్గిస్తుంది. అయితే, మీరు ఏ నూనెను ఎంచుకుంటున్నారు అనే దానితో పాటు, దానిని ఎలా అప్లై చేస్తున్నారు అనేది కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. కాబట్టి, జుట్టుకు నూనె రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

చిక్కులు తీయకుండా నూనె రాయడం : చిక్కులు ఉన్న జుట్టుకు నేరుగా నూనె రాయడం వల్ల ఎక్కువగా ఊడిపోవడం లేదా తెగిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి, కురులకు నూనె రాసుకునే ముందు జుట్టును మెల్లగా దువ్వుకుంటూ చిక్కులేకుండా చూసుకోవాలంటున్నారు. ఎప్పుడైనా జుట్టు చివరల నుంచి చిక్కులు తీయడం ప్రారంభించి, క్రమంగా పైకి వెళ్లడం మంచిదని.. అంతేకాకుండా, గట్టిగా ఉన్న చిక్కుల గుండా దువ్వెనను బలవంతంగా లాగడం వంటివి అస్సలు చేయకూడదంటున్నారు.

మాడుపై చాలా గట్టిగా రుద్దడం : తలకు ఎక్కువసేపు మసాజ్ చేయడం వల్ల నూనె మరింత బాగ పనిచేస్తుందని అనుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. మాడుపై ఎక్కువ ఒత్తిడి చేస్తే, అది కందిపోవడంతో పాటు చిన్నగీతలు పడవచ్చంటున్నారు. నూనెను నేరుగా తలపై పోయడానికి బదులుగా, వేలికొనలను ఉపయోగించి మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలని, ఆ తర్వాత వేళ్ల చివరలతో కొన్ని నిమిషాల పాటు తలపై మెల్లగా, వృత్తాకారంలో మసాజ్ చేయడం మంచిదంటున్నారు. చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? - 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!

అవసరానికి మించి ఎక్కువ నూనెను ఉపయోగించడం : జుట్టు మొత్తం నూనెతో తడిసిపోయేలా రాయడం వల్ల ఎలాంటి అదనపు ప్రయోజనాలు ఉండవంటున్నారు నిపుణులు. ఎక్కువ నూనె ఉపయోగించడం వల్ల మాడు, జుట్టు జిడ్డుగా, బరువుగా, బంకగా తయారవుతాయని, అంతేకాకుండా ఆ జిడ్డును వదిలించడానికి పదేపదే షాంపూ చేయాల్సి వస్తుందంటున్నారు. దీనివల్ల జుట్టులోని సహజసిద్ధమైన తేమ తగ్గిపోయి మాడు మరింత పొడిబారిపోతాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, జుట్టు పొడవు, మందం, పొడిదనాన్ని బట్టి తగినంత పరిమాణంలోనే నూనెను అప్లై నూనె రాసిన తర్వాత, చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా మెల్లగా అప్లై చేయాలని వివరిస్తున్నారు. అలాగే జుట్టుకు ఎక్కువగా అప్లై చేయకుండా, చివరలపై కొంచెం ఎక్కువ శ్రద్ధ పెట్టడం మంచిదని సూచిస్తున్నారు.

రాత్రంతా నూనెను అలాగే ఉంచడం : నూనె వల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు. బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయాలని అనుకుంటే, అది చాలా స్వల్పంగా, కేవలం గోరువెచ్చగా మాత్రమే ఉండేలా చూసుకోవాలంటున్నారు. బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం వల్ల స్కాల్ప్ మీది సున్నితమైన చర్మం దెబ్బతినొచ్చని చెబుతున్నారు.

జుట్టుకు నూనె రాసే సరైన పద్ధతి : ముందుగా జుట్టు చిక్కులను పూర్తిగా తొలగించుకోవాలి. ఆ తర్వాత తక్కువ పరిమాణంలో నూనెను తీసుకుని, మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలి. ఆ తర్వాత వేలికొనలతో మాడును మెల్లగా, వృత్తకారంలో మసాజ్ చేయాలి. చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా, చివరల వరకు రాయాల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు. బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో లి. ఆపై తగినంత సమయం ఉంచి, మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## పీఎం--సేతు పరిధిలో సూరత్, విశాఖపట్నం క్లస్టర్ల కోసం షేర్‌హోల్డర్ అగ్రిమెంట్లపై సంతకాలు: తొమ్మిది ప్రభుత్వ ఐటీఐలను మెరుగుపరిచేందుకు రూ.440 కోట్లకు ఆమోదం

- పీఎం--సేతు పరిధిలో ఐటీఐల్లో పరిశ్రమ ఆధారిత మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్న ఏఎం/ఎన్ఎస్ ఇండియా



భారతదేశ ఐటీఐ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ ఇండియా)తో భాగస్వామ్యం ద్వారా గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఐటీఐలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయిబిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ అప్‌గ్రేడెడ్ ఐటీఐస్ (పీఎం--సేతు) పథకం పరిధిలో షేర్ హోల్డర్స్ అగ్రిమెంట్లపై (ఎస్‌హెచ్‌ఏలు) సంతకాలు పూర్తయ్యాయి. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక మంత్రిత్వశాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ (డీజీటీ), గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, ఏఎం/ఎన్ఎస్ ఇండియా మధ్య ఈ ఒప్పందాలు కుదిరాయి. ఇవి నిర్దేశించిన రెండు క్లస్టర్ల కోసం ఆ రెండు రాష్ట్రాల్లో ఆమోదించిన వ్యూహాత్మక పెట్టుబడి పథకాల (ఎస్ఐపీ) అమలుకు మార్గం సుగమం చేశాయి. గుజరాత్‌లోని సూరత్‌లో అయిదు ప్రభుత్వ ఐటీఐలతో కూడిన క్లస్టర్, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో నాలుగు ప్రభుత్వ ఐటీఐలతో కూడిన మరో క్లస్టర్‌కు ఈ ఒప్పందం వర్తిస్తుంది. ఇది పీఎం--సేతు అమల్లో మరో ముఖ్యమైన ఘట్టాన్ని సూచిస్తుంది. బలమైన పారిశ్రామిక భాగస్వామ్యం, అంతర్జాతీయ స్థాయి శిక్షణ వసతుల ద్వారా భారతదేశ ఐటీఐ వ్యవస్థను మార్చడమే ఈ ఒప్పందం లక్ష్యం.

ఆమోదించిన ప్రాజెక్టులను అమలు చేయడానికి పారిశ్రామిక భాగస్వామి, కేంద్రం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేసేందుకు అవసరమైన విధివిధానాలు ఎస్‌హెచ్‌ఏలపై సంతకాల చేయడం ద్వారా అధికారికంగా ఏర్పాటయ్యాయి. ఐటీఐ క్లస్టర్లను మెరుగుపరచడానికి, కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన ప్రత్యేకమైన స్పెషల్ పర్పస్ వెహికల్స్ (ఎస్‌పీవీలు) ఇప్పుడు ఏర్పాటవుతాయి. వీటిలో ఏఎం/ఎన్ఎస్ ఇండియాకు 51 శాతం వాటా ఉంటుంది. భారత ప్రభుత్వానికి, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి 24.5 శాతం చొప్పున భాగస్వామ్యం ఉంటుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీమతి దేబశ్రీ ముఖర్జీ ప్రసంగించారు. "ఈ ఒప్పందాలపై సంతకాలు చేయడం మాత్రమే మన తుది లక్ష్యం కాదు. మన ఐటీఐల పరివర్తనాత్మక ప్రయాణానికి ఇదే ఆరంభం. ఇటీవల షాంఘైలో జరిగిన వరల్డ్ స్కిల్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన తొలి పది దేశాల్లో భారత్ చోటు దక్కించుకుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ స్కిల్స్ భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దే కేంద్రాలుగా పీఎం--సేతు సంస్థలు, ఆకాంక్షాత్మక సంస్థలు ఎదగాలని ఆశిద్దాం. మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా నైపుణ్య రంగంలో ఆకాంక్షలను, నాణ్యతను, ఫలితాలను మెరుగుపరచడమే మన లక్ష్యం కావాలి" అన్నారు. భవిష్యత్తు అవసరాలకు తగిన నైపుణ్యాల కోసం పారిశ్రామిక--విద్యాసంస్థల సహకారం తన విద్య, సాంకేతిక భాగస్వామి అయిన న్యూ ఏజ్ మేకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నామ్‌టెక్) సహకారంతో ఈ ప్రాజెక్టును ఏఎం/ఎన్ఎస్ ఇండియా అమలు చేస్తుంది. తయారీ నైపుణ్యానికి, పారిశ్రామిక అంశాలకు సంబంధించిన సహకారాన్ని ఏఎం/ఎన్ఎస్ అందిస్తుంది.

పాఠ్యాంశాల విస్తరణ, శిక్షణ పరమైన సంస్కరణలు, బోధనా సిబ్బంది నైపుణ్యాల అభివృద్ధి, విద్యాపరమైన ఆవిష్కరణ లకు నామ్‌టెక్ సహకారం అందిస్తుంది. ప్రణాళి కాబద్ధమైన చర్యలు:శిక్షణ వసతులు, వర్క్‌షాపులు, ప్రయోగశాలల ఆధునికీకరణ అత్యాధునికమైన, పారిశ్రామిక అవసరాలకు తగిన విభాగాలను, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టడం అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఇప్పటికే ఉన్న పాఠ్యాంశాలను మెరుగుపరచడం బోధకుల శిక్షణ, సామర్థ్య నిర్మాణాన్ని బలోపేతం చేయడం అభ్యర్థులకు ప్రత్యక్ష, ప్రయోగాత్మక శిక్షణావకాశాలను విస్తరించడం. ఐటీఐ పట్టభద్రుల్లో శిక్షణ నాణ్యతను, ఉపాధి అవకాశాలను, పరిశ్రమ అవసరాలకు తగిన సన్నద్ధతను ఈ చర్యలు మెరుగుపరుస్తాయని అంచనా వేస్తున్నారు. పీఎం--సేతు పరిధిలో ప్రధాన పరిశ్రమ ఒప్పందం సూరత్, విశాఖపట్నం క్లస్టర్లు రెండింటికీ కలిపి రూ. 440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీనిలో సూరత్ క్లస్టర్‌కు రూ.240 కోట్లు, విశాఖపట్నం క్లస్టర్‌కు రూ.200 కోట్లను కేటాయించారు. ఇప్పటివరకు పీఎం--సేతు పథకం పరిధిలో ఆమోదం పొందిన అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడి హామీల్లో ఏఎం/ఎన్ఎస్ ఇండియా నేతృత్వంలోని ప్రాజెక్టులు ఒకటిగా నిలుస్తున్నాయి. ఈ పథకం పరిధిలోని తొలి 14 వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక (ఎస్ఐపీ)ల్లో ప్రతిపాదించిన మొత్తం పెట్టుబడి రూ.3,446 కోట్లకు ఆమోదం లభించింది. పీఎం--సేతు గురించి మొత్తం రూ.60,000 కోట్ల పెట్టుబడితో భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పీఎం--సేతు పథకాన్ని అమలు చేస్తోంది. బలమైన పారిశ్రామిక భాగస్వామ్యాలు, సంస్థాగత సంస్కరణల ద్వారా దేశ వృత్తి విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను మెరుగుపరరుస్తారు. అయిదు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌టీఐ) లను బలోపేతం చేస్తారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా 'సమావేశి ఆజీవిక యోజన'

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

- 10,000 కుటుంబాలకు జీవనోపాధి కల్పనకు శ్రీకారం
- రాష్ట్రంలో అత్యంత పేదరికానికి చరమగీతం
- అభివృద్ధి ఫలాలు నిరుపేదలకు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**సోమవారం, అక్టోబర్ 12 :** రాష్ట్రంలోని అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'సమావేశి ఆజీవిక యోజన' అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. తీవ్ర పేదరికం వల్ల స్వయం సహాయక సంఘాల పరిధిలోకి రాని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందని నిరుపేద కుటుంబాలను గుర్తించి, పేదరికం నుంచి బయట పడేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. యానాది, చెంచు కులాల జనాభా ఎక్కువగా ఉన్న 26 మండలాల్లోని 650 గ్రామ సంఘాల ద్వారా 10,000 అతి నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి... భాగస్వామ్య గ్రామీణ మదింపు, గృహ సర్వేల ద్వారా కుటుంబాలను గుర్తిస్తామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ' యాప్ ద్వారా వల్లార్‌బులిటీ ఇండెక్స్ ( దుర్బలత్వ సూచీ ) ఆధారంగా ప్రాధాన్యతా ర్యాంకింగ్ ఇస్తారని మంత్రి పేర్కొన్నారు. మండల సమాఖ్యలు ఎంపిక చేసే 100 మంది ఉపాధి సఖులు ప్రతి ఒక్కరూ 100 కుటుంబాలకు మార్గదర్శకత్వం వహిస్తూ సహాయపడతారని.. ప్రతి కుటుంబానికి తగిన ప్రత్యేక జీవనోపాధి ప్రణాళికను సిద్ధం చేస్తారని మంత్రి తెలిపారు. ఇందులో ప్రకృతి వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించి, ఆస్తుల ఏర్పాటు వరకు ఉపాధి సఖులు తోడ్పాటు అందిస్తారని.. ఈ కార్యక్రమానికి 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ పాలసీస్' సాంకేతిక సహకారాన్ని అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

ఈ నెల 21న సెర్ప్ కార్యాలయంలో 26 మండల సమాఖ్యల అధ్యక్షులతో సమావేశం, జాగ్‌రూవీ యాప్‌పై శిక్షణ ఉంటుందని.. అక్టోబర్ 25 – 30 మధ్య గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఉపాధి సఖులకు శిక్షణ ఇస్తారని మంత్రి తెలిపారు. నవంబర్ 1 – 15 తేదీల మధ్యలో గృహ సర్వే నిర్వహణ, 16న అత్యంత నిరుపేద కుటుంబాల తుది జాబితా ప్రకటన తర్వాత డిసెంబర్‌లో కుటుంబాల వారీగా జీవనోపాధుల గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే జనవరి నుంచి బ్యాంకు అనుసంధానం జీవనోపాధి ఆస్తుల ఏర్పాటు ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, "అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వరుసలో ఉన్న కుటుంబం వరకు అందాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొ న్నారు. నిరుపేద కుటుంబాలు వెనకపడకుండా స్వయం సహాయక సంఘాల మహిళల సామర్థ్యాన్ని ఉపయోగించుకుని ఈ పథకాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.

## అత్యాచారం మరియు (అనైతిక రవాణా నిరోధక చట్టం) కేసుల గుర్తింపు టోలీ-చౌకీ పోలీసులచే 8 మంది నిందితుల అరెస్టు

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్




**గోల్కొండ జోన్, హైదరాబాద్‌తోలిచౌకి డివిజన్:** హైదరాబాద్‌లోని టోలీచౌకీ పోలీసులు అత్యాచారం మరియుకేసులను ఛేదించి, 24 గంటల వ్యవధిలోనే 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలు: టోలీచౌకీ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం. 473/2026; సెక్షన్లు 1372 140(3), 143(2)(3), 144, 127(2), 64, 61,3(5)చట్టం సెక్షన్లు 56,1617 మరియు సెక్షన్లు 3, 4, 5 కింద కేసులు నమోదు చేయబడ్డాయి. నిందితుల పేర్లు: షేక్ ఆతిఫ్. సాబియా బేగం. మహమ్మద్ హాజీమియా ఆఫ్రీన్ అలియాస్ సనా. సమ్రీన్ బేగం. మహమ్మద్ నదీమ్మహమ్మద్ కైఫుద్దీన్ అలీ బిన్ అక్రమ్ సంక్షిప్త వివరాలు: 02/09/2026న, ఆతిఫ్ అనే వ్యక్తి బాధితురాలైన బాలికను టోలీచౌకీ నుండి తన ఆటలో కిడ్నాప్ చేసి, తన పథకం ప్రకారం అట్టాపూర్ వద్దదించాడు. అక్కడ ఆ బాలికను సనా మరియు సమ్రీన్ అనే మహిళలకు అప్పగించాడు. వారు ఆ బాలికను మంచి ఆహారం మరియు పడక (వసతి) ఆశ చూపి ఒప్పించడానికి ప్రయత్నించారు. అనంతరం, వారు బలవంతంగా ఆ బాలికను అట్టాపూర్ పిల్లర్ నంబర్ 200 సమీపంలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న సాబియా బేగం (హాజీమియా భార్య)కు అప్పగించి, ఆమె నుండి రూ. 30,000/– తీసుకున్నారు. ఆ డబ్బును ఆతిఫ్, సనా మరియు సమ్రీన్ పంచుకున్నారు. ఆ తర్వాత సబియా బేగం బాధితురాలిని వ్యభిచారంలోకి దింపింది; అక్కడ లైంగిక సుఖం కోసం చాలా మంది వ్యక్తులు వచ్చేవారు. తనను వదిలిపెట్టమని బాధితురాలు సబియా బేగమ్‌ను అడిగినప్పుడు, వ్యభిచారం చేయించడానికి ఆతిఫ్, సనా మరియు సమ్రీన్ ఆమె (సబియా) నుండి డబ్బు తీసుకున్నారని, అందుకే ఇన్ని రోజులుగా వేర్వేరు వ్యక్తులతో ఆ పని చేయించాల్సి వచ్చిందని సబియా బేగం ఆమెకు చెప్పింది. నిందితులు నుండి వరకు ఉన్నవారు వినియోగదారులకు మరియు సెక్స్ వర్కర్లకు మధ్య సమన్వయం చేస్తూ, వారికి అవసరమైన ఏర్పాట్లు చేసేవారు. చివరకు, 05/10/2026న బాధితురాలు సబియా బేగం మరియు ఆవ్యభిచార గృహం నుండి ఎలాగోలా తప్పించుకుని ఇంటికి చేరుకుంది. ఇంటికి వచ్చిన తర్వాత, ఆమె తన కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని తెలియజేసి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది మరియు చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. 09-10-2026న నిందితులు నుండి వరకు ఉన్నవారిని అరెస్టు చేసి, గౌరవనీయులైన న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి: 6మొబైల్ ఫోన్లు మరియు ఒక ఆటో (నంబర్: 308350 నేర ఉద్దేశ్యం:మైనర్ బాధితులను అక్ర మ రవాణా చేయడం మరియు లైంగికంగా దోపిడీ చేయడం ద్వారా చట్టవిరుద్ధమైన ఆర్థిక లాభం పొందడమే నిందితుల ఉద్దేశ్యం. కేసు వివరాల ప్రకారం, బాధితురాలిని ఆహారం మరియు ఆశ్రయం కల్పిస్తామని నమ్మించి, వేర్వేరు ప్రాంతాలకు తరలించి, వ్యభిచారం కోసం ఇతర వ్యక్తులకు అప్పగించారు.

బాధితురాలి దోపిడీకి సంబంధించి నిందితులు డబ్బును స్వీకరించి పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుల నిర్దిష్ట పాత్రలు మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు గౌరవనీయులైన న్యాయస్థానం ముందు విచారణ మరియు రుజు వుకు లోబడి ఉంటాయి. ఈ కేసును టోలిచౌకి డివిజన్ శ్రీ సయ్యద్ ఫయాజ్ మార్గదర్శకత్వంలో మరియు గోల్కొండ జోన్ శ్రీ జె.రాఘువేం దర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో, టోలిచౌకి పోలీ స్ స్టేషన్ సిబ్బందితో కలిసి శ్రీ ఎల్. రమేష్ నాయక్ , శ్రీ జి. బలరాజ్ (అదనపు ఇన్‌స్పెక్ట ర్) మరియు శ్రీ ఎస్. రవి కుమార్ ఛేదించా రు. అత్యాచారం– మరియు కేసును వేగంగా ఛేదించడంలో వారు అభినందనీయమైన వృత్తిప రమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్

## భక్తులకు సౌకర్యవంతమైన దర్శనమే లక్ష్యం

- సామాన్య భక్తులకు మెరుగైన దర్శన ఏర్పాట్లు
- భక్తుల రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు -- భద్రతకు పెద్దపీట
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
- రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్




**ఇంద్రకీలాద్రి విజయవాడ అక్టోబర్ 12, 2026:** అమ్మవారి దర్శనానికి విచ్చేసే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శన అనుభవాన్ని అందించేందుకు దేవస్థానం, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం ఇంద్రకీలాద్రి పై మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా అమ్మవారి దర్శనం కలిగించడంతోపాటు గౌరవ రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మూలా నక్షత్రం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అమ్మవారి దర్శనం సౌకర్యవంతంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వీఐపీ భక్తులతో పాటు సామాన్య భక్తులందరికీ ప్రాధాన్యతనిస్తూ, భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు పర్యవేక్షిస్తున్నారన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారన్నారు. భక్తులు ఎక్కువసేపు ఇబ్బందులు పడకుండా దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాన్నారు. భద్రతకు ప్రాధాన్యత -- నిరంతర పర్యవేక్షణ ఉత్సవాల సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధా న్యతనిస్తూ తగిన బందోబస్తు ఏర్పాటు చేశార న్నారు. భక్తులకు మెరుగైన సేవలందించడ మే లక్ష్యంనవరాత్రి ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం, భద్రతతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని అందించడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు.

## పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు/ఆగిరిపల్లి, అక్టోబరు12:** ఆగిరిపల్లి మండలం కృష్ణవరం గ్రామంలో సోమవారం సాయంత్రం రూ 80 లక్షలు వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాలు, రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులకు, ఆగిరిపల్లి గ్రామంలో రూ 20లక్షలు వ్యయంతో నిర్మించనున్న ముదిరాజుల కమ్యూనిటీ హాలుకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి భూమి పూజలు, శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. గ్రామస్థులు పూలజల్లుతో, బాణా సంచాలు పేల్చి ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులను ఇచ్చి మంత్రి నుదుటిన మహిళలు కుంకుమ తిలకందిద్దారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల్లో మిగిలి ఉన్న పనులు దశలు వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు, గంగిరెద్దులు సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి నగర పంచాయతీలో ?18 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం - ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, అక్టోబర్ 12 :** చింతలపూడి నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా 18 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సోమవారం శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులతో చింతలపూడి నగర పంచాయతీలో రహదారులు, పట్టణ సుందరీకరణ, పరిపాలనా మౌలిక సదు పాయాల అభివృద్ధి సాధించనున్నట్లు తెలిపారు శంకుస్థాపన కార్యక్రమాల సందర్భంగా స్థానిక కూటమి నాయకులు,

కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీజేల హోరు, డప్పుల మోతలు, నాయకులు మరియు కార్యకర్తల

సందడితో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# వినియోగదారులకు చైతన్యం కలిగించాలి డిసిఎస్ఓ వెంకటేష్



**చెరుకు శ్రీనివాస్**

**నల్లగొండ సూర్యాపేట జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి జిల్లాలో వినియోగదారులకు చైతన్యం కలిగించడానికి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని డీసీఐసీ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సమావేశం ఎన్.డి.సి.సి.సి. జిల్లా అధ్యక్షులు అన్నెబోయిన మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిసిఎస్ఓ టి.వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తామని వివరించారు.
తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లా డుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా డ్రగ్ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వినియో గదారుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘాల ప్రతినిధులను అభినంది ంచారు. క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారుల సొసైటీలకు సంక్షేమ నిధి కోసం నీతి రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఎ.హిమగిరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సమావేశంలో డిసిఐసి జిల్లా కన్వీనర్లు చింతమల్ల గురవయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వ ర్లు, కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అస్మా, ముస్తఫా, జిల్లా సహాయ కార్యదర్శి పసు నూరి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దువ్వ గీత, మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ సిహెచ్. సాంబశివరావు, చండూరు డివిజన్ కన్వీనర్ గండూరి నర్సింహ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జూలూరు వెంకటేశం, తాందారి యాదయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రతినిధులు పి.కవిత, వి.వాణిశ్రీ, సీతారాములు, హరి, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలి - త్రిపురారంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్




**త్రిపురారం, అక్టోబర్ 12 ప్రతినిధి):** రైతుల పంటలకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ త్రిపురారం మండల కేంద్రంలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ..నాగార్జునసాగర్ నియోజకవరానికి తలాపున కృష్ణమ్మ ప్రవహిస్తున్నా సాగు, తాగు నీరు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దద్దమ్మ పాలన సాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలలో 17 సార్లు సాగర్ ఎడమ కాలువకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చింది. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందజేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం ద్వారా వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిన్నది. నాగార్జునసాగర్ జలాశయంలో 535 అడుగుల నీరు ఉన్నప్పటికీ సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేయలేదు. ఆయకట్టు సగభాగం బీడువారిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఆరు కారులలో మూడు కారులకు కూడా సక్రమంగా నీటిని వ్యవసాయానికి ఇవ్వలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యాసంగిలో నీళ్లు లేక, కరెంటు లేక పొలాలు ఎండిపోయినాయి. ఒక ఏడాది సక్రమంగా నీళ్లు ఇచ్చి, మరల ఏడాది వానాకాలం నీరు ఇవ్వలేదు, యాసంగికి క్రాప్ హాలిడే ప్రకటించింది. బోర్లు, బావుల కింద తిండి గింజల కోసం వరి సాగు చేసిన రైతులకు కూడా సక్రమంగా కరెంటు ఇవ్వడం లేదు. రోజుకు ఐదారు గంటలు కూడా వ్యవసాయానికి కరెంటు రావడం లేదు. కరెంటు కొందామన్నా దొరకడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం, సిగ్గుచేటు. వచ్చే యాసంగిలో కరెంటు, సాగు నీరు ఇవ్వలేమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది. యాసంగిలో రైతులెవరూ పంటలు పండించవద్దని క్రాప్ హాలిడే ప్రకటించిన అసమర్థ ప్రభుత్వం ఇది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వచ్చిన 24 గంటల కరెంటు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో నిలబడింది. ఫ్యూచర్ సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది. దోచుకోవడం, దాచుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకుల నైజం అయిపోయింది. కాంగ్రెస్ పార్టీని పాతర వేస్తేనే తెలంగాణకు మేలు జరుగుతుంది.
బాబు కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధిక లోడుతో సుబాబుల్ లారీలు గ్రామాల మీదుగా యథేచ్ఛగా రవాణా

**కారేపల్లి, అక్టోబర్ 12:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని పలు గ్రామాల మీదుగా అధిక లోడుతో సుబాబుల్ కర్రలను తరలిస్తున్న లారీలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. లారీలపై పరిమితికి మించి ఎత్తుగా సుబాబుల్ కర్రలను లోడ్ చేసి రవాణా చేస్తుండటంతో గ్రామాల్లోని విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ఇరుకైన రహదారులు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగల వద్ద అధిక లోడుతో వెళ్లే లారీల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. సుబాబుల్ కర్రలు విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతోపాటు, వాహనదారులు, రహదారిపై వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో లారీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? గ్రామీణ ప్రాంతాల్లో



రవాణా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధిక ఎత్తులో లోడింగ్ చేస్తూ విద్యుత్ తీగలకు ప్రమాదం కలిగించే పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

# ఎముకలే కాదు, గుండె ఆరోగ్యాన్ని సైతం కాపాడే విటమిన్ డి అధ్యయనంలో వెల్లడి




విటమిన్ డి శరీరంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, గుండె ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని కణ ప్రక్రియల్లోనూ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం జంతువులు, కణాలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా వచ్చినవే కావడంతో, మనుషుల్లోనూ ఇదే ప్రభావం ఉంటుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. ఎలుకలపై పరిశోధన..
ఈ అధ్యయనంలో భాగంగా ఎలుకలకు వివిధ స్థాయిల్లో విటమిన్ డి అందించి, వాటి గుండె ఆరోగ్యంపై ప్రభావాలను పరిశీలించారు. అలాగే ఆక్సీకరణ ఒత్తిడికి గురైన ఎలుకల గుండె కణాలపై ప్రయోగాలు నిర్వహించారు. విటమిన్ డి తక్కువగా లేదా తగినంతగా అందని ఎలుకల్లో గుండె కణాలకు ఆక్సీకరణ వల్ల కలిగే నష్టం పెరిగినట్లు గుర్తించారు. కణాలను రక్షించడంలో సహాయపడే గ్లుటాథయోన్ స్థాయిలు తగ్గడంతోపాటు, కీలకమైన యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్‌ల పనితీరు కూడా మందగించినట్లు తేలింది. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కణాలను కాపాడే ఎన్ఆర్ఎఫ్2 అనే రక్షణ వ్యవస్థ పనితీరు దెబ్బతిన్నట్లు పరిశోధకులు గుర్తించారు. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం జంతువులు, కణాలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా వచ్చినవే కావడంతో, మనుషుల్లోనూ ఇదే ప్రభావం ఉంటుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. ఎలుకలపై పరిశోధన..ఈ అధ్యయనంలో భాగంగా ఎలుకలకు వివిధ స్థాయిల్లో విటమిన్ డి అందించి, వాటి గుండె ఆరోగ్యంపై ప్రభావాలను పరిశీలించారు. అలాగే ఆక్సీకరణ ఒత్తిడికి గురైన ఎలుకల గుండె కణాలపై ప్రయోగాలు నిర్వహించారు. విటమిన్ డి తక్కువగా లేదా తగినంతగా అందని ఎలుకల్లో గుండె కణాలకు ఆక్సీకరణ వల్ల కలిగే నష్టం పెరిగినట్లు గుర్తించారు. కణాలను రక్షించడంలో సహాయపడే గ్లుటాథయోన్ స్థాయిలు తగ్గడంతోపాటు, కీలకమైన యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్‌ల పనితీరు కూడా మందగించినట్లు తేలింది. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కణాలను కాపాడే ఎన్ఆర్ఎఫ్2 అనే రక్షణ వ్యవస్థ పనితీరు దెబ్బతిన్నట్లు పరిశోధకులు గుర్తించారు.
కణాలపై తగ్గిన ఒత్తిడి..విటమిన్‌డి లోపం ఉన్న ఎలుకల గుండెలో కణాల అంతర్గత ఒత్తి డికి సంబంధించిన సంకేతాలు పెరిగినట్లు అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్ ఒత్తిడి, ఆటోఫాజీ, అపోప్టోసిస్ వంటి ప్రక్రియలకు సంబంధించిన సూచికల్లో మార్పులు కనిపించాయి. అపోప్టోసిస్ అంటే కణాలు ప్రణాళికాబద్ధంగా మరణించే ప్రక్రియ. దీర్ఘకాలం పాటు విటమిన్ డి తగినంతగా అందకపోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, క్రమంగా గుండె కణాలకు నష్టం కలిగించే అవకాశముందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఎలుకల గుండె కణాలపై నిర్వహించిన మరో ప్రయోగంలోనూ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా కణాల మనుగడ తగ్గి, నష్టం పెరిగినట్లు గుర్తించారు. అయితే ప్రయోగాలకు ముందు గుండె కణాలకు విటమిన్ డి క్రియాశీల రూపాన్ని అందించినప్పుడు యాంటీఆక్సిడెంట్ ప్రతిస్పందనలు మెరుగుపడి, కణాలపై ఒత్తిడి, నష్టం, మరణానికి సంబంధించిన సంకేతాలు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ఫలితాలు విటమిన్ డి గుండె కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడుతుందనే అవకాశాన్ని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రయోగాల ఆధారంగా విటమిన్ డి లోపం నేరుగా మనుషుల్లో గుండె జబ్బులకు కారణమవుతుందని నిర్ధారించలేరు. మనుషుల్లోనూ ఇదే ప్రభావాలు కనిపిస్తాయా, విటమిన్ డి స్థాయిలకు గుండె ఆరోగ్యానికి మధ్య ఎలాంటి సంబంధం ఉందనే విషయాలను తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం జంతువులు, కణాలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా వచ్చినవే కావడంతో, మనుషుల్లోనూ ఇదే ప్రభావం ఉంటుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. ఎలుకలపై పరిశోధన..అపోప్టోసిస్ అంటే కణాలు ప్రణాళికాబద్ధంగా మరణించే ప్రక్రియ. దీర్ఘకాలం పాటు విటమిన్ డి తగినంతగా అందకపోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, క్రమంగా గుండె కణాలకు నష్టం కలిగించే అవకాశముందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఎలుకల గుండె కణాలపై నిర్వహించిన మరో ప్రయోగంలోనూ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా కణాల ఈ అధ్యయనంలో భాగంగా ఎలుకలకు వివిధ స్థాయిల్లో విటమిన్ డి అందించి, వాటి గుండె ఆరోగ్యంపై ప్రభావాలను పరిశీలించారు. అలాగే ఆక్సీకరణ ఒత్తిడికి గురైన ఎలుకల గుండె కణాలపై ప్రయోగాలు నిర్వహించారు. విటమిన్‌డి తక్కువగా లేదా తగినంతగా అందని ఎలుకల్లో గుండె కణాలకు ఆక్సీకరణ వల్ల కలిగే నష్టం పెరిగినట్లు గుర్తించారు. కణాలను రక్షించడంలో సహాయపడే గ్లుటాథయోన్ స్థాయిలు తగ్గడంతోపాటు, కీలకమైన యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్‌ల పనితీరు కూడా మందగించినట్లు తేలింది. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కణాలను కాపాడే ఎన్ఆర్ఎఫ్2 అనే రక్షణ వ్యవస్థ పనితీరు దెబ్బతిన్నట్లు పరిశోధకులు గుర్తించారు. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌లోని ఐసీఎం ఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. వైద్యుల సలహా లేకుండా విటమిన్ డి సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోకుండా, అవసరమైతే పరీక్షలు చేయించుకుని లోపాన్ని గుర్తించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. కణాలపై తగ్గిన ఒత్తిడి..విటమిన్ డి లోపం ఉన్న ఎలుకల గుండెలో కణాల అంతర్గత ఒత్తిడికి సంబంధించిన సంకేతాలు పెరిగినట్లు అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్ ఒత్తిడి, ఆటోఫాజీ, అపోప్టోసిస్ వంటి ప్రక్రియలకు సంబంధించిన సూచికల్లో మార్పులు కనిపించాయి. అపోప్టోసిస్ అంటే కణాలు ప్రణాళికాబద్ధంగా మరణించే ప్రక్రియ. దీర్ఘకాలం పాటు విటమిన్‌డి తగినంతగా అందకపోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, క్రమంగా గుండె కణాలకు నష్టం కలిగించే అవకాశముందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఎలుకల గుండె కణాలపై నిర్వహించిన మరో ప్రయోగంలోనూ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా కణాల మనుగడ తగ్గి, నష్టం పెరిగినట్లు గుర్తించారు. పరీక్షలుతప్పనిసరి..అయితే ప్రయోగాలకు ముందు గుండె కణాలకు విటమిన్ డి క్రియాశీల రూపాన్ని అందించినప్పుడు యాంటీఆక్సిడెంట్ ప్రతిస్పందనలు మెరుగుపడి, కణాలపై ఒత్తిడి, నష్టం, మరణానికి సంబంధించిన సంకేతాలు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ఫలితాలు విటమిన్ డి గుండె కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడుతుందనే అవకాశాన్ని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రయోగాల ఆధారంగా విటమిన్‌డి లోపం నేరుగా మనుషుల్లో గుండె జబ్బులకు కారణమవుతుందని నిర్ధారించలేరు. మనుషుల్లోనూ ఇదే ప్రభావాలు కనిపిస్తాయా, విటమిన్ డి స్థాయిలకు గుండె ఆరోగ్యానికి మధ్య ఎలాంటి సంబంధం ఉందనే విషయాలను తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. వైద్యుల సలహా లేకుండా విటమిన్ డి సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోకుండా, అవసరమైతే పరీక్షలు చేయించుకుని లోపాన్ని గుర్తించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# రక్తపోటు అదుపులోకి రావడం లేదా అసలు కారణాలు ఇవే..

రక్తపోటు అంటే చాలామంది రెండు సంఖ్యలుగా మాత్రమే చూస్తారు. కానీ గుండె అలా చూడదు. రక్తపోటు ఎక్కువగా ఉండే పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని పంపించేందుకు గుండె మరింత శ్రమించాల్సి వస్తుంది. కాలక్రమేణా ఈ అదనపు ఒత్తిడి రక్తనాళాలను దెబ్బతీసి, గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధుల ముప్పును పెంచుతుంది. చికిత్స తీసుకుంటున్నప్పటికీ రక్తపోటు అదుపులోకి రాకపోతే ఈ ఆందోళన మరింత ఎక్కువగా ఉంటుంది. కనీసం మూడు రకాల మందులు తీసుకుంటున్నప్పటికీ రక్తపోటు 140/90 ఎంఎంహెచ్‌జీ లేదా అంతకంటే ఎక్కువగా కొనసాగితే దాన్ని రెసిస్టెంట్ హైపర్ టెన్షన్‌గా పరిగణిస్తారు. ఇలాంటి రోగులకు రక్తపోటు అదుపులో ఉన్నవారితో పోలిస్తే గుండెపోటు, పక్షవాతం, చివరి దశ మూత్రపిండాల వ్యాధి, మరణం వంటి సమస్యల ముప్పు రెండు నుంచి ఆరు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. భారత్‌లో పెరుగుతున్న సమస్య..భారత్‌లో ఈ సమస్య చాలామంది ఊహించిన దానికంటే పెద్దదే. తాజా ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 గణాంకాల ప్రకారం, 15 ఏళ్లు పైబడిన భారతీయ మహిళల్లో 19.4 శాతం, పురుషుల్లో 22.1 శాతం మందికి రక్తపోటు ఎక్కువగా ఉంది లేదా దాన్ని నియంత్రించేందుకు మందులు వాడుతున్నారు. 17 లక్షల మందికి పైగా భారతీయులపై నిర్వహించిన ఒక విశ్లేషణలో, హైపర్‌టెన్షన్ ఉన్నవారిలో కేవలం 8.5 శాతం మందికే రక్తపోటు నియంత్రణలో ఉన్నట్లు తేలింది. సమర్థవంతమైన రక్తపోటు నియంత్రణ ఎంత పెద్ద సవాలో ఇది స్పష్టం చేస్తోంది. అయితే మందులు క్రమం తప్పకుండా తీసుకుంటూ,



ఆహారంపై శ్రద్ధ పెట్టి, శారీరకంగా చురుకుగా ఉన్నప్పటికీ రక్తపోటు తగ్గకపోతే ఏం చేయాలి? అని చాలా మంది ఆందోళన చెందుతుంటారు. ఇందుకు నిపుణులు సమాధానాలు చెబుతున్నారు. అధిక రక్తపోటును నియంత్రించడం ప్రతిసారీ మరో ట్యాబ్లెట్ వేసుకోవడం లేదా జీవన శైలిలో మరింత కఠినమైన మార్పులు చేయడం మాత్రమే కాదు. సరైన చికిత్స తీసుకుంటున్నప్పటికీ రక్తపోటు ఎక్కువగానే ఉంటే, అది ఎందుకు అదుపులోకి రావడం లేదనే విషయాన్ని వైద్యులు పరిశీలించాల్సి ఉంటుంది. జీవనశైలి మార్పులు అవసరం..జీవనశైలిలో మార్పులకు ఇప్పటికీ ఎంతో ప్రాధాన్యం ఉంది. ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, మద్యపానాన్ని పరిమితం చేయడం, పొగాకు వినియోగాన్ని నివారించడం, తగినంత నిద్ర పొందడం వంటి చర్యలు రక్తపోటును మెరుగ్గా నియంత్రించేందుకు సహాయపడతాయి. అయితే ఆరోగ్యకరమైన అలవాట్లు ఉన్నంత మాత్రాన ప్రతి ఒక్కరిలో రక్తపోటు ఒకే విధంగా స్పందిస్తుందని చెప్పలేం. నిజమైన ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రక్తపోటు నిరంతరం ఎక్కువగా ఉంటే వైద్యపరమైన సమీక్ష చేయించుకోవాలి. చికిత్సకు లొంగని అధిక రక్తపోటుకు అనేక కారణాలు ఉంటాయి. వైద్యులు ముందుగా రోగి సూచించిన విధంగా మందులు తీసుకుంటున్నారా, రక్తపోటును సరిగ్గా కొలుస్తున్నారా అనే విషయాలను పరిశీలిస్తారు. అధిక ఉప్పు వినియోగం, ఊబకాయం, స్లీప్ అప్నియా, మూత్రపిండాల వ్యాధి లేదా ఇతర మందుల వినియోగం రక్తపోటు పెరగడానికి కారణమవుతున్నాయా అనే విషయాన్ని కూడా చూస్తారు. వీటితోపాటు హార్మోన్లకు సంబంధించిన కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది కూడా పరిశీలిస్తారు. నిరంతరం రక్తపోటు పెరగడానికి కారణమయ్యే హార్మోన్లలో ఆల్డోస్టెరోన్ ఒకటి. శరీరంలో ఉప్పు, నీటి సమతుల్యతను నియంత్రించడంలో ఈ హార్మోన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆల్డోస్టెరోన్ అధికంగా ఉత్పత్తి అయితే శరీరంలో సోడియం, నీరు ఎక్కువగా నిల్వ ఉంటాయి. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. కాలక్రమేణా రక్తనాళాలు, ఇతర అవయవాల్లో కూడా మార్పులు రావడానికి ఇది కారణమవుతుంది. అందుకే సాధారణ చికిత్స సరిపోనప్పుడు రోగి హైపర్‌టెన్షన్‌కు అసలు కారణం ఏమిటో తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలాకాలంగా రక్తపోటు నియంత్రణలో లేకపోతే మందు మోతాదును పెంచడం లేదా మరో మందును చేర్చడం సాధారణ చికిత్సా విధానంగా ఉంది. ఇవి ఇప్పటికీ ముఖ్యమైన చర్యలే. అయితే ప్రస్తుతం హైపర్‌టెన్షన్ చికిత్స మరింత వ్యక్తిగతీకృత విధానం వైపు సాగుతోంది. కేవలం రక్తపోటు సంఖ్యను చూడడంతో ఆగకుండా, ఆ రక్తపోటు పెరగడానికి వెనుక ఉన్న జీవశాస్త్రపరమైన కారణం ఏమిటో తెలుసుకోవడంపై వైద్యులు ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. ఆల్డోస్టెరోన్ ఉత్పత్తి వంటి నిర్దిష్ట జీవసంబంధ మార్గాలను లక్ష్యంగా చేసుకునే ఆధునిక చికిత్సలు ఈ మార్పును ప్రతిబింబిస్తున్నాయి. రోగి రక్తపోటు ఎందుకు నియంత్రణలోకి రావడం లేదో అర్థమైన తర్వాత, తదుపరి చికిత్సా చర్యపై వైద్యులు మరింత సమర్థవంతంగా నిర్ణయం తీసుకుంటారు. మెరుగుపరచడం మాత్రమే కాదు.

# కొత్త పిచ్.. ఎలా స్పందిస్తుందో!

### ఎర్ర, నల్ల మట్టి మిశ్రమంతో పిచ్ సిద్ధం
### ఉప్పల్‌లో భారత్‌వెస్టిండీస్ నాలుగో టీ20.. భారీ స్కోర్లకు అవకాశం

హైదరాబాద్:భారత్, వెస్టిండీస్ టీ20 సిరీస్ భారీ స్కోర్లతో ఆసక్తికరంగా సాగుతున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానుల దృష్టి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంపై పడింది. ఈ సిరీస్‌లో నాలుగో టీ20 మ్యాచ్ బుధవారం ఉప్పల్‌లో జరగనుంది. సిరీస్‌ను గెలుచుకోవాలని భారత్ పట్టుదలతో ఉండగా, పోటీలో నిలిచి సిరీస్‌ను సమం చేయాలని వెస్టిండీస్ భావిస్తోంది. ఈ మ్యాచ్‌కు కొత్తగా రూపొందించిన పిచ్‌ను కేటాయించడంతో అది ఎలా స్పందిస్తుందన్న ఆసక్తి నెలకొంది. **15 ఏళ్ల తర్వాత కొత్త పిచ్‌లు**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉప్పల్ స్టేడియంలో సుమారు 15 ఏళ్ల తర్వాత పిచ్‌లను మార్చింది. గతంలో ఎర్రమట్టితో రూపొందించిన పిచ్‌లు ఉండగా, తాజాగా ఎర్రమట్టి, నల్లమట్టి మిశ్రమంతో కొత్త పిచ్‌లను సిద్ధం చేశారు. పిచ్‌లతోపాటు మైదానం వెలుపలి ప్రాంతాన్ని కూడా ఆధునీకరించే చర్యల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టారు. కొత్త పిచ్‌పై భారత్‌వెస్టిండీస్ మ్యాచ్ జరగనుండటంతో బ్యాటింగ్, బౌలింగ్‌కు ఎలాంటి



పరిస్థితులు అనుకూలిస్తాయన్నది చర్చనీయాంశంగా మారింది.**గతంలో పరుగుల వరద** ఉప్పల్ స్టేడియం భారీ స్కోర్లకు పేరుగాంచింది. ఇక్కడ జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు భారీ పరుగులు సాధించారు. 2024లో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో భారత్ 297 పరుగులు నమోదు చేసింది. 2025 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగులు సాధించింది. ఈ నేపథ్యంలో కొత్త పిచ్ కూడా బ్యాటర్లకు అనుకూలించి మరోసారి భారీ స్కోర్లకు వేదికగా మారుతుందా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. **బ్యాట్‌కు, బంతికి సమాన పోటీ ఉంటుందా?** ఎర్రమట్టి పిచ్‌లపై సాధారణంగా బ్యాటింగ్ అనుకూలంగా ఉంటుంది. తాజాగా రూపొందించిన మిశ్రమ మట్టి పిచ్‌లో ఎర్రమట్టి లక్షణాలతోపాటు నల్లమట్టి స్వభావం కూడా ఉండనుంది. దీనివల్ల బంతికి మంచి వేగం, బౌన్స్ లభించే అవకాశం ఉంది. బంతి కొత్తగా ఉన్నప్పుడు బౌలర్లకు సహకారం లభించవచ్చని, బంతి పాతబడిన తర్వాత బ్యాటర్లు పరుగులు సాధించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడవచ్చని అంచనా. ఈ పిచ్‌పై కూడా 200కు పైగా పరుగులు నమోదయ్యే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. **సిరీస్ విజయం కోసం ఇరు జట్ల పోరాటం** భారత్ సిరీస్ విజయంపై దృష్టి పెట్టగా, వెస్టిండీస్ సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. కొత్త పిచ్‌పై టాస్ కీలకం కానుందా? తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు భారీ స్కోరు సాధిస్తుందా? లేక బౌలర్లు ఆధిపత్యం చెలాయిస్తారా? అన్న ప్రశ్నలకు మ్యాచ్‌లోనే సమాధానం లభించనుంది. కొత్త పిచ్ స్వభావం, ఇరు జట్ల వ్యూహాలు, బ్యాటర్ల దూకుడు ఉప్పల్ మ్యాచ్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి.

# గెలుపు ముంగిట హైదరాబాద్!

### త్రిపుర రెండో ఇన్నింగ్స్ 99/7.. మరో 61 పరుగుల వెనుకంజ
### ఇన్నింగ్స్ విజయంపై హైదరాబాద్ గురి

హైదరాబాద్:రంజీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్ విజయానికి చేరువైంది. బౌలర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో త్రిపుర జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 134 పరుగులకే కుప్పకూలిన త్రిపుర, రెండో ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. దీంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని అధిగమించేందుకు ఇంకా 61 పరుగులు చేయాల్సి ఉంది. మిగిలిన మూడు వికెట్లను త్వరగా పడగొట్టి ఇన్నింగ్స్ విజయంతో టోర్నీలో శుభారంభం చేయాలని హైదరాబాద్ జట్టు పట్టుదలతో ఉంది. **తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ ఆధిపత్యం**అంతకుముందు హైదరాబాద్ తన తొలి ఇన్నింగ్స్‌లో 294 పరుగులకు ఆలౌటై 160 పరుగుల కీలక ఆధిక్యాన్ని సాధించింది. బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో జట్టు ప్రత్యర్థిపై పైచేయి సాధించింది. తన్మయ్ అగర్వాల్ 54 పరుగులతో అర్ధశతకం సాధించగా, రుతిక్ యాదవ్ 150 బంతుల్లో ఐదు ఫోర్లతో 61 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. సీవీ మిలింద్ 55 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 40 పరుగులు సాధించాడు. రాహుల్ 119 బంతుల్లో 40 పరుగులు చేయగా, అనికెత్ రెడ్డి 20 పరుగులు చేశాడు. త్రిపుర బౌలర్లలో సందీప్ సర్కార్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ హైదరాబాద్ బ్యాటర్లు కీలక పరుగులు సాధించడంతో



జట్టు భారీ ఆధిక్యాన్ని అందుకుంది.

**రెండో ఇన్నింగ్స్‌లోనూ త్రిపురకు కష్టాలు** 160 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన త్రిపుర బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడ్డారు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో జట్టు కష్టాల్లో పడింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ క్రమాన్ని దెబ్బతీశాడు. కెప్టెన్ మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లు తీసి తన వంతు పాత్ర పోషించాడు. రుతిక్ యాదవ్, అభిరాథ్ రెడ్డి చెరో వికెట్ సాధించి త్రిపురను మరింత ఒత్తిడిలోకి నెట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన త్రిపుర ఇంకా 61 పరుగుల వెనుకంజలో ఉండటంతో హైదరాబాద్ విజయం దాదాపు చేరువలో కనిపిస్తోంది. చివరి రోజు ఉదయం సెషన్‌లో మిగిలిన మూడు వికెట్లు త్వరగా తీస్తే ఇన్నింగ్స్ విజయాన్ని అందుకునే అవకాశం ఉంది.బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన హైదరాబాద్ జట్టు రంజీ ట్రోఫీలో తొలి విజయాన్ని నమోదు చేయాలని చూస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన ఆధిక్యం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్ల ప్రదర్శన జట్టుకు కలిసొచ్చాయి. త్రిపుర మిగిలిన వికెట్లను కాపాడుకుంటూ లోటును అధిగమించేందుకు ప్రయత్నించనుండగా, హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్‌ను త్వరగా ముగించాలనే లక్ష్యంతో బరిలోకి దిగనున్నారు. చివరి రోజు ఆటలో హైదరాబాద్ ఇన్నింగ్స్ విజయాన్ని అందుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది

# టీసీఏతో గ్రామీణ క్రికెటర్లకు భరోసా!



### 32 జిల్లాల యువ ఆటగాళ్లకు అన్యాయం జరగకుండా పోరాటం
### అవసరమైతే బీసీసీఐ కార్యాలయం ఎదుట వేల మందితో ధర్నా: ధరం గురువారెడ్డి

హైదరాబాద్: తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెటర్ల ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించి, రంజీ ట్రోఫీతో పాటు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి తీర్చిదిద్దడమే తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన లక్ష్యమని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ, తగిన అవకాశాలు లభించక పలువురు యువ ఆటగాళ్లు వెనుకబడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఆదివారం వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 లీగ్ చాంపియన్‌షిప్ పోటీలను టీసీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయచందర్‌రెడ్డితో కలిసి గురువారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ క్రికెటర్లకు అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అవసరమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలోని 32 జిల్లాల క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గురువారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎదిగే క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించాలని, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్రికెట్‌లో ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రాంతంతో సంబంధం లేకుండా అర్హులైన ఆటగాళ్లకు ముందుకు వెళ్లే అవకాశం కల్పించాలని అన్నారు.గ్రామీణ క్రికెటర్లకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు అవసరమైతే భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యాలయం ఎదుట వేల మందితో ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత యువ ఆటగాళ్లకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రికెట్ ప్రతిభను వెలికితీసి, యువ ఆటగాళ్లకు సరైన వేదిక కల్పించడమే లక్ష్యంగా టీసీఏ పనిచేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### టీ20 సిరీస్ టైటిల్ స్పాన్సర్‌గా
# ముత్తూట్ ఫిన్‌కార్ప్

- భారత క్రికెట్‌తో మరింత చేరువయ్యే అవకాశం




హైదరాబాద్:భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. బుధవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నాలుగో టీ20 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో కుదిరిన ఒప్పందం ప్రకారం భారత్‌లో జరిగే దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఈ సంస్థ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. ఈ సందర్భంగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ జార్జ్ మాట్లాడుతూ, భారత ప్రజలకు మరింత చేరువయ్యేందుకు క్రికెట్ ఒక అర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను కలిపే క్రికెట్‌తో భాగస్వామ్యం తమ సంస్థకు ప్రత్యేక అవకాశమని పేర్కొన్నారు.బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ మాట్లాడుతూ, భారత జట్టు స్వదేశీ సీజన్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం భారత క్రికెట్ విస్తృతి, ప్రజలతో దాని అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా క్రికెట్ అభిమానులతో సంస్థ అనుబంధం మరింత బలపడనుంది.

# ఎంఎస్ఎల్ విజేత రేజింగ్ బుల్స్

- ఫైనల్లో సన్‌క్రెస్ట్ వారియర్స్‌పై మూడు వికెట్లతో విజయం




మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్ (ఎంఎస్ఎల్) తొలి సీజన్ విజేతగా రేజింగ్ బుల్స్ నిలిచింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో సన్‌క్రెస్ట్ వారియర్స్‌పై మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌క్రెస్ట్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. రామ్ పాటిల్ 40 పరుగులతో రాణించాడు. రేజింగ్ బుల్స్ కెప్టెన్ హరీశ్ మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టు పరుగుల వేగాన్ని నియంత్రించాడు.అనంతరం 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రేజింగ్ బుల్స్ 19.2 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. పవన్ చెరుకూరి 47 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడగా, ఓపెనర్ అబిద్ అజహరుద్దీన్ 41 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సిరీస్ అంతటా నిలకడగా రాణించిన నీరజ్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా, ఫైనల్లో మూడు వికెట్లు తీసిన హరీశ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లీగ్‌కు మంచి స్పందన లభించిందని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.పి. రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రెండు సీజన్లు నిర్వహించడంతోపాటు, ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా వేలం నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వెటరన్ క్రికెటర్ల ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ లీగ్ మంచి వేదికగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. భవిష్యత్తులో పోటీలను దక్షిణ మండల స్థాయి నుంచి దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# టీ20ల్లో వెస్టిండీస్ ప్రపంచ రికార్డు!

- 2 వేల సిక్సర్లు బాదిన తొలి జట్టుగా చరిత్ర
- రెండో స్థానంలో భారత్.. మూడో స్థానంలో న్యూజిలాండ్




క్రీడలు: పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 2 వేల సిక్సర్లు బాదిన తొలి జట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. భారత్‌తో ఇండోర్‌లో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో కరీబియన్ ఆటగాళ్లు ఈ ఘనతను సాధించారు. ఈ మ్యాచ్‌కు ముందు వెస్టిండీస్ ఖాతాలో 1,997 సిక్సర్లు ఉండగా, మరో మూడు సిక్సర్లు బాదితే ఈ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది. మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన వెస్టిండీస్ బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని అందుకున్నారు.**దూకుడైన ఆటతో అరుదైన ఘనత** టీ20 క్రికెట్‌లో భారీ షాట్లు ఆడటానికి వెస్టిండీస్ ఆటగాళ్లు పెట్టింది పేరు. గతంలో క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, ఆండ్రీ రస్సెల్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఈ ఫార్మాట్‌లో తమదైన ముద్ర వేశారు. వారి వారసత్వాన్ని ప్రస్తుత ఆటగాళ్లు కూడా కొనసాగిస్తున్నారు. ఫలితంగా అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల సిక్సర్ల మైలురాయిని అందుకున్న తొలి జట్టుగా వెస్టిండీస్ నిలిచింది.**భారత్ కూడా వెనుకంజలో లేదు** ఈ జాబితాలో భారత జట్టు రెండో స్థానంలో కొనసాగుతోంది. భారత బ్యాటర్లు ఇప్పటివరకు 1,997 సిక్సర్లు బాదారు. వెస్టిండీస్ రికార్డుకు భారత్ చేరువలోనే ఉంది. న్యూజిలాండ్ 1,585 సిక్సర్లతో మూడో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 1,500 సిక్సర్లతో నాలుగో స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా 1,407, ఇంగ్లండ్ 1,406, ఆస్ట్రేలియా 1,400 సిక్సర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.**రికార్డు సాధించినా.. మ్యాచ్‌లో భారత్‌దే విజయం** ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో వెస్టిండీస్ జట్టు చారిత్రక రికార్డు సాధించినప్పటికీ, మ్యాచ్‌లో మాత్రం భారత్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 223 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 30 బంతుల్లో 69 పరుగులతో చెలరేగగా, ఇషాన్ కిషన్ 18 బంతుల్లో 37 పరుగులు సాధించాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ గట్టిగా పోరాడినా, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి జట్టుకు 14 పరుగుల విజయాన్ని అందించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 21 ఆధిక్యంలోకి వెళ్లింది.మొత్తంగా, భారీ సిక్సర్లు బాదడంలో వెస్టిండీస్ జట్టు తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. అదే సమయంలో భారత్ కూడా ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరువగా ఉండటంతో రానున్న మ్యాచ్‌ల్లో ఈ రికార్డు మరింత ఆసక్తికరంగా మారనుంది.

# మేధ, జై జాస్తి జంటగా

## మైత్రీ మూవీ మేకర్స్ కొత్త చిత్రం






టాలీవుడ్‌లో సీనియర్ నటుడు శ్రీకాంత్ కుమార్తె మేధ మేకా హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి నెలకొంది. జై జాస్తి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి 'మైత్రీ ఇన్ లవ్' అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "వారితో మొదలై, మీ హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునే ప్రేమకథ ఇది" అనే వ్యాఖ్యతో ఈ పోస్టర్‌ను పంచుకుంది. ఇది ఒక అందమైన ప్రేమకథగా రూపుదిద్దుకోనుందని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి పృథ్వీ వనం దర్శకత్వం వహిస్తుండగా, మహేశ్ బాబు. పి క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈ కొత్త సినిమా టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. కాగా, నేటి ముహూర్తం ఈవెంట్ కు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నటుడు శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. దర్శకురాలు నందినిరెడ్డి ముహూర్తం షాట్ కు క్లాప్ కొట్టారు.

# అల్లు అర్జున్ తో మాట్లాడుతున్న ఫొటోను పంచుకున్న లోకేశ్

### "ఆసక్తికరమైన అప్‌డేట్స్ త్వరలోనే.." అంటూ క్యాప్షన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'ఏఏ23'పై ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ ప్రాజెక్టు ఆగిపోయిందంటూ ఇటీవల ప్రచారం జరగ్గా.. దర్శకుడు లోకేశ్ తాజా పోస్టుతో ఆ ఊహాగానాలకు తెరదించారు. త్వరలోనే ఆసక్తికరమైన వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు. లోకేశ్ కనగరాజ్ సోమవారం తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అల్లు అర్జున్‌తో మాట్లాడుతున్న ఫొటోను పంచుకున్నారు. "ఆసక్తికరమైన అప్‌డేట్స్ త్వరలోనే వస్తున్నాయి" అంటూ క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ సినిమాపై అభిమానుల్లో మళ్లీ అంచనాలు పెరిగాయి. అల్లు అర్జున్, లోకేశ్ కనగరాజ్ తొలిసారి కలిసి పనిచేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో అధికారికంగా ప్రకటించారు. ఆ సందర్భంగా విడుదల చేసిన వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. అందులో ఓ సింహం స్థిరంగా నిలబడగా.. దాని చుట్టూ కొన్ని నక్కలు తిరుగుతూ ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాయి. ఈ వీడియో సినిమా కథ గురించి పెద్దగా వివరాలు వెల్లడించకపోయినా.. ప్రాజెక్టుపై భారీ అంచనాలు పెంచింది. 'ఏఏ23'ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. గతంలో అల్లు అర్జున్ నటించిన బ్లాక్‌బస్టర్ 'పుష్ప'ను కూడా ఈ నిర్మాణ సంస్థే తెరకెక్కించింది. అయితే 'ఏఏ23' కథ, ఇతర నటీనటులు, చిత్రీకరణ వివరాలపై అధికారికంగా మరింత సమాచారం రావాల్సి ఉంది. మరోవైపు అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇందులో దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్నారు. అల్లు అర్జున్, దీపికా తొలిసారి జంటగా కనిపించనున్న ఈ సినిమాపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ 44వ పుట్టినరోజు సందర్భంగా 'రాకా'ను అధికారికంగా ప్రకటించడంతో పాటు ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు 'ఏఏ23'పై లోకేశ్ చేసిన తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందా? ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్న ఉత్కంఠ మొదలైంది.

# నా జీవితంలో చేసిన అతిపెద్ద ప్రయోగం అదే..

### ఆసక్తికర విషయాలు చెప్పిన రాజమౌళి





దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి కెరీర్‌లో 'బాహుబలి'కి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాతో ఆయన పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సంపాదించగా, 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. అయితే తనకు అత్యంత సంతృప్తినిచ్చిన సినిమా మాత్రం 'బాహుబలి' కాదని రాజమౌళి వెల్లడించారు. తనలో నిజమైన ఆత్మవిశ్వాసాన్ని నింపిన చిత్రం 'ఈగ' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

సూపర్‌స్టార్ మహేశ్ బాబుతో కలిసి రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఈ నేపథ్యంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌తో మాట్లాడిన ఆయన తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. ప్రేక్షకులు తన కెరీర్‌ను 'బాహుబలి'కి ముందు, తర్వాత అని విభజించి చూస్తారని, కానీ తన దృష్టిలో మాత్రం 'ఈగ'కు ముందు, తర్వాత అనే విభజన ఉంటుందని తెలిపారు. 'ఈగ' తన కెరీర్‌లో చేసిన అతిపెద్ద ప్రయోగమని రాజమౌళి చెప్పారు. ఒక ఈగను ప్రధాన పాత్రగా తీసుకుని, దాని చుట్టూ భావోద్వేగాలతో కూడిన కథను నడిపించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని వివరించారు. ఆ సినిమా తనకు అందించిన సంతృప్తి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎన్ని సినిమాలు తీసినా 'ఈగ' తనకు ఎప్పటికీ ప్రత్యేకంగానే ఉంటుందని స్పష్టం చేశారు. రాజమౌళి వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. భారీ స్థాయి చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు, తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిన సినిమాగా 'ఈగ'ను పేర్కొనడం విశేషం. మరోవైపు మహేశ్ బాబుతో రూపొందిస్తున్న 'వారణాసి'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.



# అసలు ఊహించలేదు..

### జడ్జిగా అవకాశం రావడంపై అనుపమ కామెంట్స్!

టాలీవుడ్ టాలెంటెడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ నటిస్తూ అదరగొడుతున్న ఆమె, త్వరలోనే 'క్రేజీ కల్యాణం' సినిమాతో అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న అనుపమ, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొని తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా రియాలిటీ షోకి జడ్జిగా మారడంపై ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. షాకింగ్‌గా అనిపించింది: ఇంటర్వ్యూలో భాగంగా "అది కొత్త ఏమీ కాదు.. జడ్జి అవ్వడం, డాన్స్ షో చేయడం మీకు ఎలా అనిపించింది?" అని ప్రశ్నించగా, అనుపమ చాలా సరదాగా స్పందించారు. "నాకు కూడా ఇదొక పెద్ద షాకే. నేను అసలు ఊహించలేదు. సడన్‌గా అలాంటి ఒక అవకాశం వచ్చింది. కొత్త విషయాలను ప్రయోగాత్మకంగా చేయడం నాకు ఇష్టం కాబట్టి వెంటనే ఓకే చెప్పాను. ఇక ఇప్పటికే సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు చేశాను" అంటూ తన ఆశ్చర్యంతో పాటు ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు. 'ఢీ' షోలో జడ్జిగా ఎంట్రీ: తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న 'ఢీ' డ్యాన్స్ షోకు అనుపమ పరమేశ్వరన్, జానీ మాస్టర్ జడ్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. సినిమాల్లో గ్లామర్, యాక్టింగ్‌తో అలరించే అనుపమ, తొలిసారి ఒక డ్యాన్స్ రియాలిటీ షోకి జడ్జిగా ఎంట్రీ ఇవ్వడం ఆమె కెరీర్‌లో మరో విశేషంగా నిలిచింది. పల్లెటూరి నేపథ్యంలో 'క్రేజీ కల్యాణం': ఇదిలా ఉంటే, అక్టోబర్ 16న విడుదల కానున్న 'క్రేజీ కల్యాణం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అనుపమ పరమేశ్వరన్, అఖిల్ రాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక తెలంగాణ గ్రామీణ నేపథ్యం, బంధువుల గొడవలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సాగే ఈ సినిమా ట్రైలర్ ఇటీవల విడుదలై యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.

# పవన్ కల్యాణ్ తొలి సినిమాకు 30 ఏళ్లు..

## అల్లు అరవింద్ స్పెషల్ నోట్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమలో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక లేఖను విడుదల చేశారు. పవన్ కల్యాణ్ సినీ ప్రస్థానం, ఆయన సామాజిక దృక్పథాన్ని ప్రశంసిస్తూ రాసిన ఈ లేఖ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

"ప్రియమైన శ్రీ పవన్ కల్యాణ్ గారికి, మన ఇద్దరి కలయికలో వచ్చిన మొదటి సినిమా విడుదలై 30 సంవత్సరాలు పూర్తయిందని తెలిసి ఆశ్చర్యానికి, దాదాపు షాక్‌కు గురయ్యాను. ఈ పరిశ్రమలో మీరు అద్భుతమైన ప్రయాణాన్ని సాగించారు. 30 ఏళ్లు పూర్తి చేసుకున్న మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని అల్లు అరవింద్ తన లేఖలో పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ భవిష్యత్తును ఉద్దేశిస్తూ, "మీరు ఎంచుకున్న మార్గంలో మరిన్ని సంవత్సరాలు విజయం సాధించి, సంతృప్తికరమైన జీవితం గడపాలని నేను ఆకాంక్షిస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా, సినిమాలకు అతీతంగా సమాజం పట్ల మీకున్న విస్తృత దృష్టిని, మీరు చేస్తున్న సేవను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని కొనియాడారు. చివరగా, "డియర్ కల్యాణ్, మరోసారి అభినందనలు. నా శుభాకాంక్షలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి" అని అల్లు అరవింద్ తన లేఖను ముగించారు.

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా పరిచయమైన "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" చిత్రానికి అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మూడు దశాబ్దాల క్రితం ప్రారంభమైన వారి ప్రొఫెషనల్ బంధాన్ని గుర్తుచేసుకుంటూ, నేడు పవన్ కల్యాణ్ ఒక నటుడిగానే కాకుండా ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో ఉన్న తరుణంలో అల్లు అరవింద్ ఈ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కల్యాణ్, సుప్రియ యార్లగడ్డ జంటగా ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రం 1996 అక్టోబరు 11న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ తొలి చిత్రంలో పవన్ నటనకు మంచి మార్కులే పడ్డాయి.







# 'కాస్ట్' టీజర్ విడుదల

వరుణ్ సందేశ్, గగన్ బాబు , సత్యం రాజేశ్, రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సోషల్ డ్రామా 'కాస్ట్'. ఏకే జంపన్న రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. కశిక కపూర్, దివి వద్యా కథానాయికలుగా నటిస్తున్నారు. తాజాగా ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్‌ను లాంచ్ చేశారు టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ ఈ సినిమాతో జంపన్నకు చాలా మంచి పేరు రావాలని, మరిన్ని సక్సెస్‌ఫుల్ సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రొడ్యూసర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ 'మా హీరోలు వరుణ్ సందేశ్, గగన్, రవితో పాటు మా టెక్నీషియన్లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అనూప్ రూబెన్స్ అద్భుతమైన మ్యూజిక్ చేశారు. త్వరలోనే పాటలు విడుదలవుతాయి. డైరెక్టర్ ఈ సినిమాను బ్రహ్మాండంగా తీశారు' అని అన్నారు. డైరెక్టర్ ఏకే జంపన్న మాట్లాడుతూ ఈ సినిమాలో వరుణ్ సందేశ్, రాజేశ్, రవి, గగన్ అద్భుతంగా నటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు, నవీన్ ఎర్నేని, గగన్ బాబు, అనూప్ రూబెన్స్, రవి, సత్యం రాజేశ్, దివి వద్యా పాల్గొన్నారు.